




నవతెలంగాణ

మన గద్వాల నియోజకవర్గం



ప్రత్యేక సంచిక

ఉమ్మడి మహబూబ్‌నగర్ | 12 పేజీలు | అక్టోబర్ - 2023



ప్రశాంతంగా ఉన్న గద్వాల నియోజకవర్గంలో రాజకీయ లబ్ధి కోసం కొందరు కులాల మధ్య చిచ్చు పెడుతుంటే, మరి కొందరు మతాల మధ్య చిచ్చు పెడుతూ తమ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 5 ఏండ్లుగా నియోజకవర్గంలో ప్రజలు కుల, మతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగిస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా బతకడం ఇష్టం లేని కొందరు అలజడలు సృష్టించేందుకు పావులు కదుపుతున్నారు. ప్రజలు అలాంటి వారికి సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో నవతెలంగాణ ముఖాముఖి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

రాజకీయ లబ్ధి కోసమే

కుల,మతాల మధ్య చిచ్చు





నవతెలంగాణ : ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన మిమ్మల్ని డిస్ క్వాలిఫై చేయించారు కదా ఎలా ఫీలయ్యారు.?

ఎమ్మెల్యే : ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక దొంగచాటుగా దెబ్బతీయాలని కుట్రలకు తెర లేపుతూ కొందరు ప్రయత్నాలు చేశారు. దేవుని దయ వల్ల న్యాయం నా పక్షాన ఉంది కాబట్టి సుప్రీంకోర్టు నాకు అనుకూలంగా స్టే ఇచ్చింది చివరికి న్యాయమే గెలిచింది. సినిమాలలో విలన్ ముందు గెలుస్తాడు చివరికి హీరోనే గెలుస్తాడు. ఇది ముమ్మాటికి గద్వాల నియోజకవర్గం ప్రజల విజయం.

నవతెలంగాణ : కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీములు ప్రవేశపెడతామని చెబుతున్నారు. అమలు సాధ్యమేనా.?

ఎమ్మెల్యే : కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎందుకు సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వడం లేదు, పక్కనే ఉన్న కర్ణాటకలో హామీలు గుప్పించి గెలిచిన తర్వాత చేతులెత్తేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలో 6 గ్యారెంటీ స్కీములు ఇస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు. సంక్షేమ పథకాల అమల్లో బిఆర్ఎస్ దేశం లోనే అగ్రస్థానంలో ఉంది. అన్ని ప్రజలు గమనిస్తున్నారు.

నవతెలంగాణ : ఇప్పటికీ మీపై దుష్ప్రచారం జరుగుతుంది దీనికి మీ సమాధానం.?

ఎమ్మెల్యే : అదంతా నేనంటే గిట్టని వారు చేస్తున్న ప్రచారం. నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే అలా చేస్తున్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు. నేనేంటో గద్వాల ప్రజలకు తెలుసు కాబట్టి ఇంకా నాపై నమ్మకం ఉంచి ప్రజలు ఆదరిస్తున్నారు.

నవ తెలంగాణ : ఇప్పటికీ నీపై చాలా కోర్టు కేసులు ఉన్నాయని విమర్శలు ఉన్నాయి దీనికి మీరేమంటారు.?

ఎమ్మెల్యే : కేవలం నేను బంగ్లా నుండి బయటకు వచ్చిన కారణంగానే రాజకీయ దురుద్దేశంతో, అధికార దాహంతో పెట్టిన కేసులే అధికంగా ఉన్నాయి. 20 ఏళ్లుగా మా కుటుంబాన్ని అన్ని విధాలుగా వేధిస్తూ ఆర్థిక నష్టం కలిగిస్తున్నారు. గతంలో పోలీసుల అండతో ఆస్తులను సైతం ధ్వంసం చేయించారు దేవుని దయవల్ల కోర్టులో చాలావరకు కేసులు కొట్టివేశారు. ఇప్పటికీ కేసులు కొన్ని ఉన్నాయి. ఈ

- **కేసీఆర్ స్టడీ సర్కిల్ తో నిరుద్యోగులకు శిక్షణ**
- **ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం**
- **సంక్షేమ పథకాల నిర్వహణతో దేశంలో నెంబర్ వన్**
- **సాగునీటితో నడిగడ్డ సస్యశ్యామలం**

కేసులన్నీ నామీద కక్ష సాధింపుతో పెట్టినవి మాత్రమే.

నవతెలంగాణ : నెట్టెంపాడు ప్రాజెక్టును నేనే తెచ్చాను. గద్వాల నా హయంలోని అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి అంటున్నారు. దీనికి మీరు ఏమంటారు.?

ఎమ్మెల్యే : గద్వాలలో మాజీ మంత్రి హయాంలో కేవలం వారి కుటుంబమే అభివృద్ధి చెందింది. కమీషన్లు, బెదిరింపులతో రూ. కోట్లు గడించారు. మంత్రిగా పనిచేసినా గద్వాల నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. నెట్టెంపాడు గురించి మాజీ మంత్రి మాట్లాడడం విడ్డూరం. 1998లో చంద్రబాబు శంకుస్థాపన చేస్తే, వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా పాత ప్రాజెక్టును పునరుద్ధరించారు. 4 ఏళ్లలో పూర్తి చేయాల్సి ఉండగా కాసుల కోసం కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేసి పనుల్లో జాపం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెద్దమనసుతో పెండింగ్ పనులను పూర్తి చేసి నెట్టెంపాడు ద్వారా లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. నియోజకవర్గంలో ఉన్న రిజర్వాయర్లు, కుంటలు చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి.



నవతెలంగాణ : గట్టు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి పనులు చురుకుగా నిర్వహిస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సాయం లోనే ప్రారంభించామని కొందరు అంటున్నారు. ఇది ఎంతవరకు నిజం.?

ఎమ్మెల్యే : గట్టు ఎడారి ప్రాంతం, వలసలకు నిలయం ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి గట్టు ఎత్తిపోతల పథకం గురించి నేను అడిగిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకొని నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. దీనిపై వారు మాట్లాడటం సమంజసం కాదు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం 3 వేల ఎకరాల సామర్థ్యంతో శంకుస్థాపన చేశారు. నిధులు లేకుండా ఏదైనా ప్రాజెక్ట్ ఉందంటే అది గట్టు ఎత్తిపోతల పథకం మాత్రమే. బిఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల బృందంతో సర్వే చేయించి డిపిఆర్ ను సిద్ధం చేసి 33 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గట్టు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాము. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ : గద్వాల అభివృద్ధికి ఈ 5 ఏండ్ల లో మీరు చేసిన అభివృద్ధి వివరిస్తారా.?

ఎమ్మెల్యే : గద్వాలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు విడుదల చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 100 పడకల ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అఫ్ గ్రేడ్ చేయడంతో పాటు పక్క భవనాన్ని నిర్మిస్తున్నాం. నర్సింగ్ కళాశాల ఏర్పాటుతో రెండు బ్యాచ్ లు నడుస్తున్నాయి. ఈ నెలలో 3వ బ్యాచ్ ప్రారంభం కానున్నాయి. త్వరలోనే మెడికల్ కళాశాలను ప్రారంభించుకోబోతున్నాం. ఇప్పటికే మెడికల్ కళాశాలకు అనుమతులు రాగా పక్క బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. గుర్రం గడ్డ ప్రజల చిరకాల కాంక్ష నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రూ.15 కోట్లతో జూరాల వద్ద మైసూర్ బృందావన్ గార్డెన్ తరహా పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే పూర్తి చేస్తాం. రూ.4 కోట్లతో కొత్త బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దాము. 2,000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అదేవిధంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందజేసేందుకు పట్టణ సమీపంలో 50 ఎకరాల్లో ప్లాట్లు తయారుచేసి పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి అనుమతులు కూడా వచ్చాయి. అసంపూర్తిగా ఉన్న ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాము.

నవతెలంగాణ : బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు మీకు బాగా నచ్చిన పథకం ఏది?

ఎమ్మెల్యే : దేశంలోని 23 రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టనటువంటి 421 సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రవేశపెట్టారు. నా మనసుకు బాగా నచ్చిన పథకం రైతు బీమా ఒక రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. దేశానికి అన్నం పెట్టే రైతులను గత ప్రభుత్వాలు విస్మరించాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం రైతు బాగుంటే దేశ బాగుంటుందని ఏ రైతు కన్నీరు పెట్టకూడదని రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. అందులో భాగంగానే రైతులకు పంట పెట్టుబడికి ఎకరానికి 10,000 అందజేస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, ఇంటింటికి మంచినీరు, చెరువుల పూడికతీత, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ , కేసిఆర్ కిట్ , ప్రతి నిరుపేదకు నెలకు 6 కిలోల బియ్యం, కులవృత్తులను ఆదుకునేందుకు సబ్సిడీపై గొర్రెలు, చేపలు అందిస్తున్నారు. దళిత బంధు, బీసీ బందు, ముస్లిం బందు పేరుతో కుల, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారు.

నవ తెలంగాణ : రూ. 5లకే భోజనాన్ని అందించడానికి కారణం చెప్తారా.?

ఎమ్మెల్యే : ధరూర్ జెడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి వారానికి ఒకరోజు పెద్దాసుపత్రిలో రోగులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది ఆమె వల్లే రూ. 5ల భోజనాన్ని అందించాలని సంకల్పించి నా పుట్టిన రోజున ప్రారంభించడం జరిగింది. ఏడాది పూర్తయింది. ప్రతిరోజు 1,000 నుంచి 1,200 మంది పేదల కడుపు నింపుతున్నాం. గ్రామాల నుండి గద్వాల కొచ్చే ప్రజలు కడుపునిండా భోజనం చేసి నన్ను, నా కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్నారు. వారి ఆశీర్వాధబలంతో మరోసారి గద్వాల కోటపై గులాబీ జెండా ఎగురవేయబోతున్నాం గద్వాల ప్రజలు మరొక్కసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను, నన్ను ఆశీర్వదిస్తారని మనసారా కోరుకుంటున్నాను.

c m y k

రైతు బంధు అన్నదాతలకు వరం

టిఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు సంక్షేమ పథకం రైతులకు వరంగా మారింది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు 5,000 చొప్పున రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరాకు 10వేల పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ఈ సాయంతో రైతులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు తీసుకునే బాధ తప్పింది. దీంతో దేశంలోని మిగతా 28 రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రైతుబంధు పథకమే కాకుండా రైతు బీమా పథకంతో 5 లక్షల సాయం అందిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటున్నారు. సంక్షేమ పథకాలను మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారులకు నేరుగా అందించేందుకు ఎమ్మెల్యే బండ్ల కష్ణ మోహన్ రెడ్డి నిరంతరం కషి చేస్తున్నారు. 73,250 మంది రైతులకు 879 కోట్ల 48 లక్షల రైతుబంధు, 1,317 మంది రైతు కుటుంబాలకు 65 కోట్ల 85 లక్షల రైతు బీమా అందించారు.



ఎం.ఎ. సుభాన్
పీఎస్‌సీ ఎస్ చైర్మన్ ,గద్వాల.

గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గ అభివద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. గతంలో ఎన్నడు ఏ ప్రభుత్వాలు చేయని...ఇక ముందు చూడని అభివృద్ధిని కేవలం పదేళ్ల పాలనలోనే చేసి చూపిస్తున్న కార్యసాధకుడు ముఖ్యమంత్రి కేసీఆర్...జిల్లా అభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ గత జూన్ 12న సమీకత కలెక్టరేట్ భవన సముదాయాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో ముఖ్యమంత్రి గద్వాల నియోజకవర్గ అభివద్ధికి ఇచ్చిన హామీ మేరకు రూ. 63.85కోట్లకు నిధులు మంజూరు చేస్తూ జీవో నం. 354ని విడుదల చేశారు.



నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే

సమైక్య పాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. నియోజకవర్గానికి ఇరువైపులా కృష్ణా, తుంగభద్రా నదులు ఉన్నప్పటికీ తాగడానికి నీరు లేక పంటలు పండించేందుకు సాగునీరు అందక ఈ ప్రాంత ప్రజలు మరో ప్రాంతానికి వలస వెళ్లి బతికే వాళ్ళు. కేసిఆర్ పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గద్వాల రూపురేఖలు మారిపోయాయి. ఇంటింటికి తాగునీరు, పంట పొలాలకు సాగునీరు రావడం వల్ల వలసలు ఆగిపోయాయి. పనులు చేసేందుకు ఇతర ప్రాంతాల వారు వలసలు వస్తున్నారు. పిలిస్తే పలికే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రెండుసార్లు ఓటమిపాలైన ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుండి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంతున్నారు. అన్ని విధాలుగా అభివద్ధి చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి అందిస్తూ కుటుంబ సభ్యునిగా మనలో ఒకనిగా గద్వాల అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నారు. నాలుగున్నర ఏళ్లలో గద్వాల అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారు.



పచ్చర్ల సుదర్శన్ రెడ్డి,
వైస్ ఎంపీపీ ధరూర్ మండలం


విజయపథంలో గద్వాల నియోజకవర్గం
గద్వాల నియోజకవర్గం
2023
గద్వాల నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్
పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రైతు
సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మన ప్రియతమ నాయకులు గద్వాల
నియోజవకర్గం అభివృద్ధి కోసం
నిరంతరం శ్రమిస్తున్న శ్రమజీవి
శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి
మన నియోకవర్గం ప్రత్యేక సంచిక
వెలువరిస్తున్న నవతెలంగాణ
పాత్రికేయులకు, యాజమాన్యానికి
శుభాభినందనలు
విష్ణుప్రియ దౌలు
7వ వార్డు కౌన్సిలర్
బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం

అభివృద్ధిలో గద్వాల

- సామాజిక సేవా కార్యక్రమాలు
- ఊరూర టీఆర్ఎస్
- ప్రతి ఇంటా కేసీఆర్ సంక్షేమం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మారిన గద్వాల రూపురేఖలు

మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఏం జరిగిందన్నది ఒక చరిత్ర అయితే... 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు అనేది మరో చరిత్ర. సమైక్య పాలనలో నడిగడ్డ ప్రాంతమైన గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి అమడ దూరంలో నిలిచి, చుట్టూ కృష్ణా నది ఉన్న తాగడానికి నీరు అందక, సాగునీరు అందక, ఈ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలసలు వెళ్లి బ్రతికే వాళ్ళం. కానీ కేసీఆర్ పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గద్వాల రూపే మారిపోయింది.

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల





జిల్లా గ్రంథాలయ భవనం కోసం రూ.1 కోటి 50 లక్షలు కేటాయించి, టెండర్ పూర్తిచేసుకుని, పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా ఆస్పత్రిలో రేడియాలజీ ల్యాబ్, ఐసీయూ, ఆక్సిజన్ ప్లాంట్ కోసం రూ.2 కోట్ల 20 లక్షలతో పనులు పూర్తిచేసుకుని ప్రారంభించుకున్నాం.విద్యుత్ సబ్ స్టేషన్లు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు చేయించి, 17 సబ్ స్టేషన్లు, 1600 ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రూ.84 కోట్ల 36 లక్షల నిధులను వెచ్చించి పనులను పూర్తి చేసి ప్రారంభించుకున్నాం. ప్రభుత్వం అందించే సంక్షేమంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక నిధులను తేవడంతో పాటు పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు పదిమందికి సొంతంగా డబ్బులు వెచ్చించి సహాయం చేయాలనే దఢ సంకల్పంతో పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 2015 నుంచి కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉపాధ్యాయ, ఎస్సై, కానిస్టేబుల్ కానిస్టేబుల్ మరియు మరియు గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న 4 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు అధునాతన అనుభవం కలిగిన అధ్యాపకులచే ఉచిత శిక్షణను ఇప్పించారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులకు సుమారు రూ.1 కోటి 50 లక్షలు విలువ చేసి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించారు. 2018 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సుమారు 4 వేల మంది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందించారు. దూర ప్రాంతాల నుండి చదువుకునేందుకు వస్తున్న పేద విద్యార్థులకు సుమారు 2 వేల మందికి ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి జిల్లా కేంద్రానికి గ్రామీణ ప్రాంతాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల కోసం ఆకలి తీర్చేందుకు కేవలం రూ.5 రూపాయలకే కడుపునిండా భోజనం అందించే కేసీఆర్ క్యాంటీన్‌ను ప్రారంభించి ప్రతినిత్యం 700 నుంచి 800 మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నాం. గద్వాల నియోజకవర్గంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు 25 వేల మందికి దరఖాస్తులు తీసుకొని, రోజువారీగా వారికి ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చేందుకు చర్యలను తీసుకున్నాం.

ప్రతి ఇంటా కేసీఆర్ సంక్షేమం

తెలంగాణ ఉద్యమ రథసారథిగా తెలంగాణకు సమైక్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయలపై గలమెత్తి, అత్యంత నిరాధరణకు గురైనది నడిగడ్డ ప్రాంతం అని గుర్తించి ఈ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించేందుకు జోగులాంబ నుంచి పాదయాత్ర చేసి ఆర్డీఎస్ జరిగిన అన్యాయాన్ని గలమెత్తి తెలంగాణ సమాజానికి చాటి చెప్పిన ఘనత కేసీఆర్‌దీ. సమైక్య పాలనలో ఈ ప్రాంతం నీటి దోపిడీకి గురై ఈ ప్రాంత రైతులు వ్యవసాయం చేయలేక అప్పుల పాలై వలస బాట పట్టితే ఈ ప్రాంతంలో గత పాలకులు సీమాంధ్ర నాయకులు మన నీటి వాటాను తీసుకుపోతే ఆ ప్రాంతానికి వెళ్లి హారతులు పట్టి తమ స్వలాభాల కోసం ఈ ప్రాంత రైతులను నట్టేట ముంచారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో ఆర్డీఎస్ ప్రాజెక్టులో భాగంగా తుమ్మిళ్ళ లిఫ్ట్ ను ఏర్పాటు చేయడంతో పాటు, సీమాంధ్ర పాలనలో నిరాధారణకు గురై గద్వాలలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు నిధులను కేటాయించి, పనులన్నింటినీ పూర్తిచేసి సాగునీరు అందించారు. సమైక్య పాలనలో నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా కేవలం 14 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందేది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందించడం జరుగుతున్నది. 2014 సంవత్సరంకు ముందు గొలుసుకట్టు చెరువులు కూడికతో ఆనవాళ్లు లేకుండా చెరువుల కింద ఆయకట్టు నీటి వసతి లేకుండా నిరుపయోగంగా మారిపోయినవి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు మండలాల్లో 452 చెరువు లున్నాయి.



మిషన్ కాకతీయ ఫేస్-1 లో 86 చెరువులకు గాను రూ.8 కోట్ల 70 లక్షలు, మిషన్ కాకతీయ ఫేస్-2 లో 73 చెరువులకు రూ.5 కోట్ల ఒక లక్షలు, మిషన్ కాకతీయ ఫేస్ -3 లో 84 లో చెరువులకు రూ.3 కోట్ల 36 లక్షలు, మిషన్ కాకతీయ ఫేస్-4 లో 41 చెరువులు రూ.1 కోటి 86 లక్షలు మొత్తం 284 చెరువులకు రూ.18 కోట్ల 94 లక్షలతో మర మ్మత్తులు చేపట్టడం జరిగింది. దీని ద్వారా 7797 ఎకరాలకు ఆయకట్టు విస్తీర్ణం పెరిగింది.

దళిత బంధు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 100 మందికి 100 మంది లబ్ధిదారులనుఎంపిక చేసి ఒక్కొక్కరికి 10 లక్షల విలువ కలిగిన యూనిట్ల స్థాపనకు యూనిట్లను అందజేయడం జరిగింది. రెండో విడతలో భాగంగా 1100 మంది లబ్దిదారులకు 1100 యూనిట్లను అందించేందుకు చర్యలు తీసు కుంటున్నాం.

బీసీ బందు : నియోజకవర్గంలో వెనకబడిన కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 13 కులాలకు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే 300 మంది లబ్దిదారులకు రూ. 1 లక్ష అందించడం జరిగింది.

గృహలక్ష్మి : సొంత స్థలం ఉండి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం రూ. 3 లక్షలు ప్రభుత్వం ఇచ్చేందుకు చర్యలు తీసుకొనగా నియోజకవర్గానికి 4500 ఇళ్లమంజూరు కాగా లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించి, ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

రైతుబంధు : గద్వాల నియోజకవర్గంలో 2014-15 సంవత్సరములో వరి సాగు 57 వేల ఎకరాలు కాగ, 2022-23 సంవత్సరానికి 1 లక్ష 58 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. 2018 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకం ద్వారా 73 వేల 256 మందికి రైతులకు రూ.879 కోట్ల 48 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.

రైతు బీమా : గద్వాల నియోజకవర్గంలో 2018 నుంచి ఇప్పటివరకు 1317 మంది రైతులు మరణించిన వారి నామీని ఖాతాల్లో రూ.65 కోట్ల 85 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా 125 మంది రైతులకు రూ.4 కోట్ల విలువైన 128 ట్రాక్టర్లు అందించడం జరిగింది. అలాగే7761 మంది రైతులకు రూ.2 కోట్ల 96 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పనిముట్లు అందించడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో ప్రతి 5 వేల ఎకరానికి ఒక క్లస్టర్ నిర్ణయించి మొత్తం నియోజకవర్గంలో 44 కస్టర్లకి 44 రైతు వేదికల ఏర్పాటుకు రూ.9 కోట్ల 68 లక్షలతో నిర్మించి, వాటిలో శిక్షణ కార్యక్రమాలను రైతులకు అందిస్తున్నారు. గద్వాల నియోజకవర్గంలో రెండు విడతలలో 39 వేల 332 మంది రైతులకు 179 కోట్ల 49 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఎన్నికల్లో చెప్పిన విధంగా 2018 కన్నా ముందు ఉన్న రైతులు రుణాలను మాఫీ చేయడం జరిగింది.

ఉచిత కరెంట్ : దేశానికి అన్నం పెట్టే రైతన్నకు 24 గంటలకరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గత పాలనలో వ్యవసాయ కనెక్షన్లు 14 వేలు మాత్రమే ఉంటే ప్రస్తుతం మాత్రం వ్యవసాయ కనెక్షన్లు 30 వేల 303 ఉన్నాయి. నియోజకవర్గంలో 33/11 సబ్ స్టేషన్లు గతంలో 18 ఉంటే ఈ ప్రస్తుతం 32 ఉన్నాయి. 33 లైన్లు 138 కిలోమీటర్లు ఉంటే ప్రస్తుతం 292 కిలోమీటర్లు ఉన్నాయి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ గతంలో 31 ఉంటే ప్రస్తుతం 57 ఉన్నాయి. గతంలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు 2 వేల 8 వందలు ఉంటే ప్రస్తుతం ఇవి 6 వేల 978 ఉన్నాయి. గతంలో గహ వినియోగదారులు 38 వేలు ఉంటే ప్రస్తుతం 70 వేల 166 మంది ఉన్నారు.

మిషన్ భగీరథ : దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం 209 కోట్లతో మిషన్ భగీరథ పథకం కింద జిల్లాలో 319 గ్రామాలలో 1444 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసి, 347 ఏర్పాటు చేసి, ఒక లక్ష 41 వేల 529 గహాలకు నల్ల కలెక్షన్లు ఇచ్చి, సురక్షితమైన తాగనీరు అందించడం జరిగింది.

మత్స్య శాఖ : గద్వాల జిల్లాలో 100 శాతం రాయితీతో చేప పిల్లలను 2015 నుంచి 2023 వరకు 411 చెరువులలో 5 కోట్ల 95 లక్షల చేప పిల్లలను వదిలారు.అలాగే ఓఈఐ పథకం ద్వారా పనిముట్లు, వాహనాలను పంపిణీని 100శాతం రాయితీతో గత మూడు సంవత్సరాల నుంచి రూ.10 కోట్లతో (1223) మోపెడు వాహనాలు, పెస్ బాకు, తెప్పలు, వలలు, 534 చక్రాల వాహనాలు, వైపు జాకెట్లు తదితర పనిముట్లను మత్స్యకారులకు అందించి చేయూత నివ్వడం జరిగింది.

పశు సంవర్ధక శాఖ : పశుసంపదను వృద్ధి చేయుటకు మరియు కులవత్తులను ప్రోత్సహించే క్రమంలో గొల్ల, కురుమలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకుగాను జిల్లాలో 206 సంఘాలతో ఉన్న సభ్యులకు మొదటి విడతగా 13277 మంది లబ్దిదారులకు 13277 యూనిట్లకు రూ.165 కోట్ల విలువగల గొర్రెల పంపిణీ చేయడం జరిగింది. అలాగే 2023-24 సంవత్సరానికి 9442 యూనిట్స్ మంజూరికి రూ. 165 కోట్లు ప్రతిపాదనలు పంపడమైనది. కురువ 33,416 లబ్దిదారులకు గుర్తించి ఒక్కొక్కరికి ఒక లక్ష 75 వేల చొప్పున రూ.584 కోట్ల మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపాం.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ : పెళ్లి చేసుకున్న ఆడబిడ్డల తల్లి ఖాతాలో ఒక లక్ష 116 అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. గద్వాలలో 8,170 మంది లబ్దిదారులకు గాను రూ.91 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందించింది.

ఆసరా పెన్షన్లు : ఎటువంటి ఆసరా లేని అభాగ్యుల కోసం ప్రభుత్వం 2016 పెన్షన్ను అందిస్తున్నది. 39 వేల 134 మంది లబ్దిదారులకు గాను 2014 నుంచి 2022 వరకు రూ.600 కోట్ల రూపాయలను అందించింది.కేసీఆర్ కిట్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలను పెంచేందుకు ప్రభుత్వం కేసీఆర్ కిట్ ను ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో 2017 నుంచి 2023 వరకు 20,740 మంది తల్లులకు వారి ఖాతాల్లో రూ.28 కోట్లు జమ చేశాం.

న్యూట్రిషన్ కిట్స్ : రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం 2023 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇప్పటివరకు 787 మంది లబ్దిదారులకు గాను మూడు కోట్ల విలువ చేసి న్యూట్రిషన్ కిట్లను అందించారు.

సీఎం సహాయ నిధి : నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చేరిన వారికి సీఎం ఆర్థిక సహాయం కింద 2018 నుంచి 2022 వరకు 1771 మంది లబ్దిదారులకు గాను రూ. 10 కోట్లను ప్రభుత్వం జమ చేయడం జరిగింది.ఐఈఓ నిధులు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి నిమిత్తం 258 పనులకు గాను రూ.70 కోట్ల నిధులను కేటాయించి పనులను పూర్తి చేసింది అలాగే మరో 63 పనులకు గాను రూ.30 కోట్ల నిధులను మంజూరు చేసి పలను పూర్తి చేసింది.

సీసీ రోడ్స్ మరియు బీటీ రోడ్స్ : గ్రామాల్లో సీసీ రోడ్లు మరియు బీటీ రోడ్లకు గాను 757 పనులకు రూ.49 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేసింది.

మన ఊరు మన బడి : గ్రామాల్లోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించి 63 పాఠశాలలో రూ.28 కోట్ల పనులను పూర్తి చేసింది. మొదటి విడత రుణమాఫీ కింద రూ.179 కోట్ల కోట్లతో రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగింది.







గద్వాల అభివృద్ధికి నిధులు విడుదల

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- రూ.63.85కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల
- హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- ముఖ్యమంత్రి సహకారంతో గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...
- ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల



గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. గతంలో ఎన్నడు ఏ ప్రభుత్వాలు చేయని...ఇక ముందు చూడని అభివృద్ధిని కేవలం పదేళ్ల పాలనలోనే చేసి చూపిస్తున్న కార్యసాధకుడు ముఖ్యమంత్రి కేసీఆర్...జిల్లా అభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటూ గత జూన్ 12న సమీకత కలెక్టరేట్ భవన సముదాయాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో ముఖ్యమంత్రి గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు రూ. 63.85కోట్లకు నిధులు మంజూరు చేస్తూ జీవో నం. 354ని విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గద్వాల జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గద్వాల నియోజకవర్గం విద్య, వైద్య, ఇతర అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం పదేళ్లలోనే చేయాల్సిన అభివృద్ధిని చేసి చూపించారని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తూ 70ఏళ్ల బంగ్లా పాలనలో జరగని అభివృద్ధిని ఈ ఐదేళ్లలోనే చేసి చూపించామని అన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాక ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాలలు మంజూరు చేసి ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రోత్సహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో రైతు వేదిక, వైకుంఠ దామాలు, పల్లె ప్రకతి వనం ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గత జూన్ నెలలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అడిగిన వెంటనే గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50కోట్లు, ప్రతి మండలానికి రూ. 25లక్షలు, గ్రామ పంచాయతీలకు రూ. 10లక్షల చొప్పున నిధులు ప్రకటించారని, నాడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధులు మంజూరు చేస్తూ జీఓ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉండాలని, మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని, గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే మనం కలలు గన్న బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని తెలిపారు. ఆ దిశగా ప్రజలు ఆలోచించి ప్రతిపక్షాలు చెప్పే మోసపూరిత మాటలు, వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని కోరారు.

కేసీఆర్ కిట్టు బాలింతలకు వరం



ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నర ఏళ్లలో పేదింటి మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకున్న వారికి కేసీఆర్ కిట్టు ప్రభుత్వం అందజేస్తుంది. ప్రైవేట్ దవఖానాల్లో కాన్పు అయితే వేల రూపాయలు ఖర్చు అయ్యేది కానీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు వల్ల పేదింటి ఆడబిడ్డలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకుంటున్నారు. మగ బిడ్డ పుడితే రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వెలు ఇవ్వడంతో పాటు పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఉత్పత్తులు అందజేస్తున్నారు. దీంతో బాలింతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు 6 నెలల పాటు సబ్బులు, నూనెలు, దోమతెర, బట్టలు తదితర వస్తువులతో పాటు కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే జనం భయపడేవారు కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. 2017 నుండి 2023 వరకు గద్వాల ప్రభుత్వాసత్రిలో 20,740 మంది గర్భిణీలు ప్రసవం అయ్యారు.

వెంకన్ గౌడ్, బారాస నాయకులు పాతపాలెం గ్రామం కేటి దొడ్డి మండలం





ఇంటింటికి మంచినీటి నల్లాలు



దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రూ. 209 కోట్లతో మిషన్ భగీరథ పథకం కింద జిల్లాలో 319 గ్రామాలల్లో 1,444 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసి 347 ఓహెచ్ఆర్సి ఏర్పాటు చేసి లక్ష 41 వేల 529 గహాలకు నల్ల కలెక్షన్లు ఇచ్చి సురక్షితమైన తాగునీరు అందిస్తుంది. పశు సంపదను వృద్ధి చేయుటకు కులవృత్తులను ప్రోత్సహించే క్రమంలో గొల్ల కురుమలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకుగాను జిల్లాలో 206 సంఘాలతో ఉన్న సభ్యులకు మొదటి విడతగా 13,277 మంది లబ్ధిదారులకు 13277 యూనిట్లకు రూ. 165 కోట్ల విలువగల గొర్రెల పంపిణీ చేయడం జరిగింది. 2023 - 24 సంవత్సరానికి 9,442 యూనిట్లు మంజూరికి రూ. 165 కోట్ల ప్రతిపాదనలు పంపించారు. లిస్టు సి 33,415 మంది లబ్ధిదారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ. లక్ష 75 వేల చొప్పున రూ.584 కోట్ల మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపడం జరిగింది.

బత్తుల ప్రభాకర్ గౌడ్,
బారాస నాయకులు ,చిన్న చింతరేవుల గ్రామం ధరూర్ మండలం





నవతెలంగాణ
ఉమ్మడి మహబూబ్‌నగర్


మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట



ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ఉందన్నది. ఎంత సత్యమో ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందింది అన్నది అంతే సత్యం సమైక్య పాలనలో దగా పడిన తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుతో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ఇందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిరంతర శ్రమకు నిదర్శనం. బీసీ బందు, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు గడపగడపకూ అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. గద్వాల జిల్లాలో మత్స్యకారులకు 100శాతం రాయితీతో చేప పిల్లలను 2015 నుంచి 2023 వరకు 411 చెరువులలో రూ.5కోట్ల 95 లక్షల చేప పిల్లలను వదిలారు. అలాగే ఓఈఐ పథకం ద్వారా పనిముట్లు వాహనాలను 100శాతం రాయితీతో గత మూడు సంవత్సరాల నుంచి అందిస్తున్నారు. రూ. 10 కోట్లతో 1223 టీవీఎస్ వాహనాలు, పెన్ బాకు, తెప్పలు, వలలు 534 నాలుగు చక్రాల వాహనాలు, లైఫ్ జాకెట్లు తదితర పనిముట్లను మత్స్యకారులకు అందించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మత్స్యకారులకు చేయూతనందిస్తున్నారు.

విష్ణుప్రియ దౌలు, 7వ వార్డు కౌన్సిలర్, గద్వాల

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



గద్వాల నియోజకవర్గం లోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. 49 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. కెసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారు. జిల్లాలోని జమ్ములమ్మ, పాగుంట వెంకటేశ్వర స్వామి, చింతరేవుల ఆంజనేయస్వామి, మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఎడారి ప్రాంతమైన గట్టు మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు గట్టు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ చేపట్టి నెట్టెంపాడు ద్వారా చెరువులను నింపి సాగునీరు అందిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా ద్వారా అన్నదాతలకు ఎంతో లాభం చేకూర్చున్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ.2016లు, వికలాంగులకు రూ.4016 పింఛన్లు అందజేస్తున్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు.

వై. రాజారెడ్డి, ఎంపీపీ మల్దకల్

నెట్టెంపాడు తో బీడు భూములు సస్యశ్యామలం



నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా బీడు భూములను సాగుభూములుగా మార్చిన ఘనత ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి దక్కుతుంది. గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదు. నెట్టెంపాడు ద్వారా గతంలో ఐదువేల ఎకరాలకు కూడా సాగునీరు అందించలేరు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులను నింపి 1.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు బీటీ రోడ్లు ఏర్పాటు చేశారు. జిల్లా ఆసుపత్రిలో రక్షిత తాగు నీటిని అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయించారు. అదేవిధంగా మూత్రపిండాల వ్యాధి బాధితులను ఆదుకునేందుకు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

జె.శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ధరూర్ మండల



వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు



వ్యవసాయం దండగ అనే నానుడి నుంచి కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగ అని ముఖ్యమంత్రి చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి 24 గంటల కరెంటు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. గతంలో వ్యవసాయానికి కరెంటు లేక రైతులు నానా తంటాలు పడేవారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ ఇవ్వడమే కాకుండా ఇండ్లకు సైతం నిరంతరాయంగా కరెంటు అందిస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించడమే కాకుండా అనుకోకుండా రైతు మతి చెందితే ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి రైతు బీమా రూ.5 లక్షలు అందజేస్తున్నారు. ఇంతే కాకుండా వ్యవసాయానికి యాంత్రికరణ పేరా ట్రాక్టర్లు మంజూరు చేయించారు. గతంలో జిల్లాలో 14 వేల కనెక్షన్లు మాత్రమే ఉండేవి ప్రస్తుతం 30వేలకు పైగా కనెక్షన్లు ఉన్నాయి. గతంలో 33/11 సబ్ స్టేషన్లు 18 ఉంటే ప్రస్తుతం 32 ఉన్నాయి.

వై సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ బిజ్వారం గ్రామం మల్దకల్ మండలం












శ్రీ జమ్ములమ్మ ఆలయం, జోగులాంబ గద్వాల జిల్లా

గద్వాలకు మెడికల్ కళాశాల మంజూరు




గద్వాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మెడికల్ కళాశాలను మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారు. ఇప్పటికే నర్సింగ్ విద్య ప్రారంభమై రెండో ఏడాది పూర్తి అయ్యింది. మూడో ఏడాది అడ్మిషన్లు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 300 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ. 59 కోట్లను మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. గట్టు ఎత్తిపోతల పథకం వల్ల కరువు, పీడిత ప్రాంతమైన గట్టు, ధరూర్, మల్దకల్, కేటి దొడ్డి మండలంలోని 33 వేల ఎకరాల సాగునీటిని కల్పించేందుకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల ద్వారా 2.80 టిఎంసిల నీటిని తీసుకొని సోమనాద్రి ఎత్తిపోతల పథకం చేపట్టాలని సంకల్పించి రూ. 581 కోట్లకు అనుమతులు ఇచ్చి పనులను ప్రారంభించి పూర్తిచేసేందుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారు.

తూము కృష్ణారెడ్డి ,బారాస నాయకులు , అమరవాయి గ్రామం మల్దకల్ మండలం



అహర్నిశలు కృషి చేస్తా



నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకొని అండగా నిలవడం వల్ల 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నికల్లో గెలిపించారు. నిరంతరం రైతులకు సాగునీరు అందిస్తూ నెట్టెంపాడు కాలువల ద్వారా కుంటలు, చెరువులు నింపడమే కాకుండా రైతులు పంటలు సాగు చేసేందుకు దగ్గరుండి నీటిని వదులుతున్నారు. గద్వాల నియోజకవర్గంలోని గద్వాల, మల్దకల్, ధరూర్ మండలాల్లో పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తున్నారు. గట్టు మండలంలో కొన్ని గ్రామాలకు సాగునీరు అందడం లేదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు గట్టు ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి పనులు ప్రారంభించారు. రూ. కోట్లు వెచ్చించి అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. గుర్రం గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి రైతుల కండ్లల్లో ప్రభుత్వం ఆనందం చూస్తుంది. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్టు, ఆసరా పింఛన్లతో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తుంది

సాయి శ్యామ్‌రెడ్డి, బారాస పట్టణ ప్రధాన కార్యదర్శి గద్వాల



అభివృద్ధి పథంలో గద్వాల

- నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే అభివృద్ధి
- 10 ఏళ్ల పాలనలోనే మెరుగైన ఫలాలు, ఫలితాలు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఏం జరిగిందన్నది ఒక చరిత్ర అయితే... 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు అనేది మరో చరిత్ర. సమైక్య పాలనలో నడిగడ్డ ప్రాంతమైన గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి అమడ దూరంలో నిలిచి, చుట్టూ కృష్ణా నది ఉన్న తాగడానికి నీరు అందక, సాగునీరు అందక, ఈ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలసలు వెళ్లి బ్రతికే వాళ్ళం. కానీ కేసీఆర్ పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గద్వాల రూపే మారిపోయింది. గద్వాల నియోజకవర్గంలో 50 ఏళ్ల పాలనకు ఈ 10 ఏళ్ల పాలనకు మధ్య పోల్చి చూడండి. ఆ 50 ఏళ్ల పాలన కంటే మన 10 ఏళ్ల పాలనలోనే మెరుగైన ఫలాలు, ఫలితాలు అందించగలిగాం. గద్వాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నాను. నాలుగున్నర ఏళ్లలో తెలంగాణలోని గద్వాలను అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెట్టేందుకు నా వంతు ప్రయత్నం చేస్తున్నాను.

నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే అభివృద్ధి


నల్ల సోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకం: గద్వాల నియోజకవర్గంలోని బీడు మరియు కరువు పీడిత ప్రాంతాలైన గట్టు, ధరూర్, మల్దకల్, కేటిదొడ్డి మండలాలలోని 33 వేల ఎకరాల సాగునీటిని కల్పించాలని రాలంపాడు రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల ద్వారా 2.80 ల నీటిని తీసుకొని సోమనాద్రి పథకం చేపట్టాలని సంకల్పించి రూ.581 కోట్లకు అనుమతులు ఇచ్చి, పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. గద్వాలకు మెడికల్ కళాశాల మంజూరు. ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక అయిన మెడికల్ కళాశాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చి, ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నది.నర్సింగ్ కళాశాలను రూ.27 కోట్లతో ఏర్పాటు చేసి, భవన నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. నర్సింగ్ విద్య ప్రారంభం అయ్యి రెండో ఏడాది పూర్తిఅయింది. 300 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.59 కోట్లను మంజూరు చేయించి పనులు ప్రారంభించాం. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ (సమీకత మార్కెట్) రూ.18 కోట్ల 50 లక్షలతో పనులు పూర్తి అయి త్వరలో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాలు ప్రతి గ్రామంలో 235 కమ్యూనిటీ హాల్ లకు గాను రూ.45 కోట్లతో ఒక్కొక్క దానికి రూ. 25 లక్షలతో నిర్మాణాలు పూర్తి అయ్యే దశలో ఉన్నాయి. జిల్లా సమీకత కలెక్టరేట్ భవనం రూ.55 కోట్లతో పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ గారిచే ప్రారంభించుకున్నాం. జిల్లా ఎస్పీ కార్యాలయ భవనం రూ.28 కోట్లతో నిర్మాణాలు పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ గారిచే ప్రారంభించుకున్నాం. నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం రూ. 6 కోట్లతో పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నది. ఇండోర్ ఆడిటోరియంకు రూ.6 కోట్ల 25 లక్షలతో పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నది. సంఘాల పార్క్ మరియు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం రూ.7 కోట్ల 73 లక్షలతో పనులు పూర్తి చేసుకున్నాము. జూరాల ప్రాజెక్టు దగ్గర బృందావన్ గార్డెన్ కొరకు రూ.15 కోట్లతో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గద్వాల పట్టణంలో ఆ నిర్మాణం రూ.25 కోట్లతో పూర్తిచేసుకుని ప్రారంభించుకున్నాం. బాలికల జూనియర్ కళాశాల బిల్డింగ్ నిర్మాణం కోసం రూ. 1 కోటి 50 లక్షలతో పనులు పూర్తి చేసుకున్నాం. మహిళా పీజీ కళాశాల హాస్టల్ మరియు నూతన బిల్డింగ్ కోసం రూ. 10 కోట్లు కేటాయించుకొని పనులు ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు నాలుగున్నర ఏళ్లలో మీ ఎమ్మెల్యేగా ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.189 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 1044 కోట్ల 24 లక్షలు మొత్తం రూ.1233 కోట్ల 24 లక్షల నిధులను ప్రభుత్వం ద్వారా తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచాం.



గద్వాల కీర్తిఘణం

• నడిగడ్డగా పిలుపు • ఆనాటి శిల్పకళా నైపుణ్యానికి ప్రత్యేకం • మహాకందకం ప్రత్యేక ఆకర్షణ

సంస్థానాల చరిత్రే ప్రాచీన భారతదేశ చరిత్ర అన్నారు కొందరు చరిత్రకారులు. భారతదేశానికి స్వాతంత్రం రాక పూర్వం 500 పైగా సంస్థానాలు ఉండేవని చరిత్ర చెబుతుంది. అలాంటి సంస్థానాల్లో గద్వాల ఒకటి. కాకపోతే ఈ సంస్థానం దేశంలోనే అతిపెద్ద నిజాం సంస్థానంలో భాగంగా ఉండి సర్వ స్వతంత్ర సంపూర్ణ రాజ్య లక్షణాలన్నీ పునికి పుచ్చుకుంది. దీనిపై సోమనాద్రుడిది చెరగని ముద్ర వేశాడని చెప్పవచ్చు. కోట చుట్టూ ఏర్పాటు చేసిన కందకం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య ఉండే ప్రాంతాన్ని నడిగడ్డగా పిలుస్తారు. నడిగడ్డ పేరు క్రమంగా గద్వాల సంస్థానంగా మారింది. భారతదేశం స్వాతంత్రం పొంది నిజం సామ్రాజ్యం భారత్ లో విలీనం అయ్యే నాటికి గద్వాల సంస్థానం తూర్పున కృష్ణానది తీరం వరకు, దక్షిణాన తుంగభద్ర నది తీరం వరకు, పడమర ప్రస్తుత కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా శివారుల వరకు, ఉత్తర దిశలో ఉత్తర భాగం నుంచి తూర్పుకు ప్రవహిస్తున్న కష్ణానది వరకు విస్తరించింది. జిల్లాలోని అతిపెద్ద భూభాగ వైశాల్యం కలిగిన సంస్థానంగా వెలుగొందింది.



గద్వాల సంస్థానాల
మూల స్తంభం నలసోమభూపాలుడు

గద్వాల సంస్థానానికి ఇంతటి ఘనకీర్తి రావడానికి మూలకారకుడు నలసోమభూపాలుడు (నలసోమనాద్రి) క్రీ.శ. 1886 - 87 నాటికి మొగలు పాదుశాల సైన్య సహకారం అందజేసి తాను ప్రత్యేక రాజ్యాన్ని ఏర్పరచుకుని మొగలు పాదుషాలు, నిజాం రాజుల నుంచి సంపూర్ణ స్వాతంత్రం పొందాడు. అయినా శత్రు రాజ్యాల నుంచి ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నాడు. గద్వాల కోటను నిర్మించినందుకు ఉప్పేరు, కర్నూల్, రాయచూర్ నవాబుల నుంచి ఎన్నో ఆటంకాలు ఎదురయ్యాయి. అంతకు పూర్వం పూడూరును రాజధానిగా చేసుకుని చిన్న రాజ్యానికి అధిపతిగా ఉండేవాడు సోమనాద్రి. తర్వాత గద్వాల కోట నిర్మాణానికి అడ్డంకులు తొలగిన తర్వాత పూడూరును వదిలి ముఖద్వారాన్ని గద్వాలకు మార్చి వేశాడు. అంతకుముందు గద్వాల కోటను నిర్మించేందుకు అనేక వ్యయప్రయాసాలు పడ్డాడు. గద్వాల కష్ణా నదికి సమీపంలో ఉన్నందున అక్కడ కోటను నిర్మించాడు. కోట చుట్టూ మహా కందకాన్ని కీ.శ 1695 - 1705 మధ్య పూర్తి చేశాడు. ఈ కోటను నిర్మించడంలో కూడా సోమనాద్రి అనేక సమస్యలను, కష్టాలను ఎదుర్కొన్నట్టు ఇక్కడ ప్రజలు కథలుగా చెప్పుకుంటారు. వాటిలో వంటి పునికే బాపనయ్య కథ బహుళ ప్రాచుర్యంలో ఉంది. కేశవాచార్యుడు అనే బ్రాహ్మణుడిని కోట నిర్మాణం కోసం బలి ఇచ్చాడనే కథను నేటికీ గద్వాల ప్రజలు చెప్పుకుంటారు. ఇదేకాక ఏడు ముక్కులతాయి అంటే ఏడు పిల్లల తల్లిని బలిచ్చి కోట నిర్మించాలని మరో కథ కూడా ఇక్కడ ప్రజల నోట్లో నానుతుంటుంది.

మరెన్నో ఆనవాళ్లు

ప్రతి సంవత్సరం గద్వాలలో జరిగే జాతర సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించేందుకు అవసరమైన పెద్ద రథాలు కలిగిన రథశాల కోటకు సమీపంలో ఉంది. ఇంతటి భారీ రథాలు తిరుపతిలో గాని, పూరి జగన్నాథ ఆలయంలో గాని లేవని చెప్పుకుంటారు. జాతర కోసం రథోత్సవానికి కేటాయించిన మైదానం నేడు తేరు మైదానంగా పిలుస్తున్నారు. పాత బస్టాండ్ సమీపంలో కేశమ్మ బావి, చౌక్యమ్మ బావి, లింగమ్మ బావి సంస్థానాదేశులు తమ తల్లుల, భార్యల స్మారకార్థం నిర్మించారని సందర్శకుల భావన. భారీ వ్యయంతో నిర్మించిన లింగమ్మ బావి సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఆ బావికి నల్లరాతి ఏనుగులు కోనేటిలోకి ఆహ్వానం పలుకుతున్నట్టుగా ఉంటుంది. ఇవే కాక బహుళ అంతస్తుల కిష్టారెడ్డి బంగ్లా. నల్ల సోమనాద్రి వాడిన ఫిరంగి, నది అగ్రహారంలోని వెంకటేశ్వర ఆలయం, స్టేషన్ రోడ్డు లోని బాలుర ఉన్నత పాఠశాల, కోటలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ జూనియర్, డిగ్రీ కళాశాలలు, రాజుల దైవభక్తికి సంస్థానాధీశుల వారసుల ప్రజా ఉదారత స్వభావానికి ప్రత్యేకంగా నిలుస్తాయి. గద్వాల రైల్వే స్టేషన్ ముఖద్వారాన్ని గద్వాల కోట కూడా ఆకారంలో నిర్మించడం విశేషం.

యుద్ధ తంత్రంలో ఆరితేరిన సోమనాథుడు

శత్రువులను మట్టి కరిపించడానికి శత్రు శిబిరాలపై మెరుపు దాడులు చేయడంలో సోమనాద్రిది అందేసిన చేయిగా చరిత్రకారులు అభివర్ణించారు. ఇంతటి ధైర్య సాహసాలను ప్రదర్శించడానికి ముఖ్య కారణం తాను యుద్ధరంగంలో ఉపయోగించే తన అశ్వమేమనని(గుర్రం) శత్రు రాజులు నిర్ధారణకు వచ్చారు. సోమనాద్రి స్వారీ చేసే అశ్వాన్ని ఎలాగైనా బంధించాలనుకున్నారు. దొంగచాటుగా గుర్రాన్ని అపహరించి దాన్ని శత్రు శిబిరంలో బంధించారు.

మహా కందకం

శత్రు దుర్భేద్యంగా నల్లని బంకమట్టితో నిర్మించిన గద్వాల కోటగోడ నిర్మాణం నేటికీ సంస్థాన పురాతన చరిత్రను ప్రతిబింబ జేస్తూ చూపరులను ఆకర్షిస్తుంది. మట్టితో పటిష్టంగా నిర్మించిన కోట గోడల పునాది మాత్రం పెద్ద పెద్ద రాళ్లతో పొందికగా మట్టితో పటిష్టంగా నిర్మించిన ఆ కోటగోడల పునాది మాత్రం పెద్ద పెద్ద రాళ్లతో పొందికగా అమర్చబడి ఉంది. ఎంతటి భారీ వర్షాలు కురిసిన కోట గోడల మధ్య గాని, బురుజుల మధ్య గాని ఇసుమంతైన కరగకపోవటం ఈ కోటగోడ ప్రత్యేకత. 16 బుర్జులతో వత్తాకారంలో నిర్మించిన ఈ కోట గోడ సుమారు 20 అడుగుల మందం కలిగి ఉండి, సైన్యం సర్వ కాలంలో పహారా కాయడానికి అనుకూలంగా మరిచారు. కోట చుట్టూ సుమారు 30 అడుగుల లోతైన కందకం తవ్వారు దీన్ని కూడా రాతి గోడలతో ఆకర్షణీయంగా నిర్మించారు శత్రు సైన్యాలు కోటలోకి చొరబడకుండా ఈ కందకాన్ని కేవలం కోట చుట్టే కాకుండా ప్రధాన పట్టణం చుట్టూరా నిర్మించారు. గద్వాల పట్టణంలో నేటికీ రాతి బురుజు మొదలుకొని అశోక్ నగర్, బుర్దపేట, కిష్టారెడ్డి బంగ్లా, వడ్డే వీధి, ఎర్రమట్టి వీధి, మెయిన్ రోడ్డు, రథశాల మీదుగా ఈ కందకం నిర్మించారు. మట్టితో నిర్మించిన ఇంత పెద్ద కోట మహాకందకం దక్షిణ భారతదేశంలో మరెక్కడా లేదని చరిత్రకారులు అంటున్నారు. కోటలో అత్యంత రమనీయంగా నిర్మించిన



చెన్నకేశవాలయం, రామాలయం, శివాలయం, గాలిగోపురం ఇప్పటికీ చెక్కుచెదరకుండా పర్యాటకుల మనసులు దోచుకుంటున్నాయి. ముఖ్యంగా రామాలయంలోని దశవతార స్తంభం ఆనాటి శిల్పకళ నైపుణ్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. కోటలోని చెన్నకేశవ ఆలయంలోని రాతి స్తంభాలు తిరుపతి వెంకటేశ్వర ఆలయాన్ని పోలి ఉంటాయి. పక్కనే ఉన్న రామాలయంలోని వేయి శిల్పాల స్తంభం, దశావతార స్తంభాలలోని శిల్పకళ అత్యంత రమనీయంగా ఉండి నేటికి సందర్శకులను ముగ్ధులను చేస్తుంది. ఇవేకాక ఈ ఆలయల పైకప్పు మధ్యలో వేలాడదీయబడినట్టు ఉన్న రాతికుచ్చు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. గద్వాల కోటలోని ఏడంకనాల సోపాగా పిలువబడుతున్న రాజ్యసౌదం, సోమనాద్రి వారసులు సీతారాం భూపాలుని భారీ విగ్రహం, చేపల బావి, కష్ణ రాంభూపాల్ విగ్రహం, దశమి కట్ట, అశ్వాల శాల మరెన్నో కట్టడాలు గద్వాల సంస్థానాధి[illegible] పరిపుష్టం చేస్తున్నాయి.



ఉప్పల శ్రీనివాస్ రెడ్డి
[illegible]
సెల్ : 9440232904



బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ధరూర్ మండల పరిధిలోని పాల్చర్ల చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆంజనేయులు, సురేష్ , సూర్య ప్రకాశ్, సతీష్,అనిల్ ఆ పార్టీ విడిచి నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే నాయకత్వాన్ని బలపరుచుట కు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వారికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు పరుశురాముడు , చిన్న కిష్టన్న , పెద్ద కిష్టన్న, గోపాల్, చెట్టుకింద హనుమంతు గోవిందు వాసు గోపాల్ చిన్న మల్లేష్ నరసన్న నరేష్ శివ సరి శివ గోవిందు శాంతన్న బసవరాజు శంకరన్న , పెద్ద మల్దకల్ కావాలి వీరందరికీ గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆడిటోరియం నిర్మాణం పనులు ఎమ్మెల్యే పరిశీలన

నవ తెలంగాణ - జోగులాంబగద్వాల

జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీ లో నూతన ఆడిటోరియం నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వలన గద్వాల నియోజక వర్గంలో ఏ రంగంలో కూడా ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ , మంత్రివర్యులు కేటీఆర్, హరీశ్ రావు గార్ల సహాయ సహకారంతో గద్వాల నియోజకవర్గంలో , గద్వాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అన్ని రంగాలలో కూడా పలు అభివృద్ధి పరుగులు తీస్తు న్నాయి అని పేర్కొ న్నారు. ఆడిటోరి యం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి ప్రజ లకు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులతో ఏర్పాటు చేసి త్వరగా ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని సంబంధించిన కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బి.యస్ కేశవ్, కౌన్సిలర్లు మురళి,నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఆర్గనైజర్ల బారి నుండి సీడు పత్తి రైతులను ఆదుకోవాలి

ఆర్గనైజర్ల భారీ నుండి సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలి. పంట కాలం రాకుండానే ముందస్తుగా ఆర్గనైజర్లు రైతులకు విత్తనాలు ఇవ్వడం వల్ల పంట సాగు చేసిన రైతులు నష్టాల బారిన పడుతున్నారు. సీడ్ పత్తి కంపెనీలు రైతులను ఆదుకునేందుకు నష్టపరిహారం అందజేయాలి. ఇందుకు ఆర్గనైజర్లు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి. నెట్టెంపాడు ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలి. గట్టు ఎత్తిపోతల పథకం నత్తనడకన నడుస్తుంది. అధికారులు చొరవ చూపి పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి. సాగునీటి ప్రాజెక్టుల మీద కొంత ప్రయత్నం జరిగినప్పటికీ భూసేకరణ సమస్యగా మారుతుంది. పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలి. ప్రభుత్వ పథకాలను పారదర్శకతతో అందించాలి. పథకాలు లబ్ధిదారులకు ఇచ్చేందుకు కిందిస్థాయి లీడర్లు మామూలు అడగడం భావ్యం కాదు దీనివల్ల ఎమ్మెల్యే కు చెడ్డ పేరు వస్తుంది. పార్టీలకతీతంగా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి. ఇతర రాష్ట్రాల నుండి కూలీలు అధికంగా నిర్మాణ పనుల్లో ఉండడం వల్ల స్థానికులకు ఉపాధి దొరకడం లేదు. ప్రభుత్వం నిర్మాణ పనుల్లో కూడా అంతర్రాష్ట్ర కూలీలు రావడం వల్ల స్థానిక కూలీలు ఉపాధి లేక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి.



ఏ వెంకటస్వామి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
జోగులాంబ గద్వాల

త్వరలోనే నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలో నుతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వలన గద్వాల నియోజకవర్గంలో ఏ రంగంలో కూడా ఏలాంటి అభివద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రివర్యులు కేటీఆర్, హరీశ్ రావు సహాయ సహకారంతో గద్వాల నియోజకవర్గంలో గద్వాల పట్టణంలో ప్రభుత్వపరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలు అన్ని రంగాలలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తీ చేసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించిన పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు, ఇతర నిత్యవసర వస్తువులు అన్ని ఈ ఇంటిగ్రేట్ మార్కెట్లో అమ్మడానికి కొనడానికి అన్ని విధాలుగా వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టణ వివిధ గ్రామాల ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఈ మార్కెట్ ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అన్ని రకాల కూరగాయలు, పూలు, పండ్లు వెజ్, నాన్ వెజ్ మరిన్ని నిత్యవసరాల వసతులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా అందుబాటులో ఉండేలా త్వరగా పూర్తి చేయాలి అని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి.యస్ కేశవ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు కురుమన్న,గంట రమేష్, మన్యం పూడూరు చిన్నయ్య, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ ఎమ్మెల్యే అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల


గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గద్వాల టౌన్ లోని గంజి పేట చెందిన షోహైబ్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 3లక్ష రూపాయల ఎల్ఓసీ లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ స్టడీ సర్కిల్ ఈ క్లాస్ రూమ్ యాప్ ప్రారంభం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల సౌలభ్యం కోసం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కష్ణ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి, కేసీఆర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకురాలు బండ్ల జ్యోతి , ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి కేసీఆర్ స్టడీ సర్కిల్‌లో ఈక్లాస్ రూమ్ యాప్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేసీఆర్ సర్కిల్ నందు నిర్వాహకులు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గతంలో గద్వాల నియోజకవర్గం ప్రజలూ తమ పిల్లలకు విద్య అందించడంలో ఆర్థిక పరిస్థితి వల్ల ఎంతో కష్టం అవుతుందని .గౌరవ ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే, విద్యార్థులు వాళ్ళ కుటుంబ పరిస్థితులు చదువులకు ఎలాటి ఇబ్బంది కాకూడదని (విద్యార్థుల) కోసం కేసీఆర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారు. ఇక మీదట వేరే ప్రాంతాలకు వెళ్ళలేక చదువు మధ్యలో ఎవరూ ఆపకూడదన్న ఉద్దేశ్యంతో తమ సొంత ఖర్చుతో గద్వాల జిల్లా కేంద్రంలో ఎన్నో మార్లు ఫ్రీ కోచింగ్ ఇప్పించారు.గద్వాల జిల్లా కేంద్రంలో కేసీఆర్ స్టడీ సర్కిల్ నందు కోచింగ్ తీసుకున్న ఎంతో మంది విద్యార్థులు తమ తమ కోర్సులలో కోచింగ్ తీసుకుని మంచి ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే ఈ రోజు మారో అడుగు ముందుకేసి ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ఈ రోజు ఈ క్లాస్ రూమ్ యాప్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించే విధానం అమలులోకి తెచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రము ఎంతో అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. విద్య అందించడంలో సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. గద్వాల నియోజకవర్గ విద్యార్థుల స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాంతాల వారిగా వారికి అవసరమైన కోర్సులను అందించడానికి అదనపు శిక్షణ అవసరం లేని ఈ క్లాస్ రూమ్ యాప్ ద్వారా అన్ని రకాల కోర్సులకు సంబంధించిన క్లాసులు అతి చిన్న వయసులో ఎందులోనైన స్థిరపడటానికి ఈ క్లాస్ రూమ్ యాప్ దారి చూపుతుంది అన్నారు. ప్రత్యేక శిక్షణ అవసరం లేకుండా నేరుగా ఎగ్జామ్స్ కు ప్రిపరేషన్ అయ్యే విధంగ డిప్లొమా, పదవ తరగతి, ఇంటర్,ఇంజినీరింగ్, సివిల్స్, కానిస్టేబుల్, ఎస్సై, బి.టేక్., ఎం.టేక్. మరి ఎన్నో కోర్సులకు సంబంధించిన క్లాసులు ఈ యాప్ ద్వారా అందు బాటులో ఉంటాయి అన్నారు. గద్వాల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ యాప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ , ఎంపీపీ విజయ్, మనోరమ్మ, జడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, రమేష్ నాయుడు చక్రధర్ రావు, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ కష్ణయ్య సార్, కెసిఆర్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు బి ఎస్ రవి, విజయభాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




విజయ పథంలో గద్వాల నియోజకవర్గం
గద్వాల నియోజకవర్గం
2023
BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి
ఎండిన నడిగడ్డ బీడు భూములను నెట్టెంపాడు,
గట్టు ఎత్తిపోతల పథకాల ద్వారా సస్యశ్యామలం చేస్తూ...
అసాధ్యం అనుకున్న జోగుళాంబ గద్వాల జిల్లాను సాధించి
సుసాధ్యం చేసి... ప్రజల ఆరోగ్యమే తన ధ్యేయమని తలచి మెడికల్,
నర్సింగ్ కళాశాలలను సాధించడంతో పాటు 100 పడకల ఆసుపత్రిని
300 పడకల ఆసుపత్రి (భవన నిర్మాణం) పూర్తి చేసి ప్రజల
హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పర్చుకున్న మన ప్రియతమ
నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి
మరోసారి గద్వాల నియోజవర్గంలో విజయ బావుటా
ఎగరవేయాలని ఆకాంక్షిస్తూ...
భారత రాష్ట్ర సమితి
గద్వాల నియోజకవర్గం

నవతెలంగాణ
మహబూబ్‌నగర్ 1
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

నేడు పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

మహబూబ్ నగర్ : తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత 12 సంవత్సరాలుగా ఇస్తున్న సాహితీ అవార్డులను సోమవారం ఇస్తున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022 సంవత్సరానికిగాను ప్రముఖ కవి డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు రచించిన అంతరంగపు భాష కవితాసంపుటి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ లోగల కాళోజీ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, యువజన సర్వీసులు, పురావస్తు, పర్యాటక, క్రీడా, సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్టఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, గౌరవ అతిథిగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి కవులు, రచయితలు హాజరు కావాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామనికి చెందిన ఆకుల రాములమ్మ (90) అనే వృద్దురాలు అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన టీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. రాములమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 - రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, రాజాపూర్ మండల టీఆర్ఎస్ పార్టీ సోషల్ ప్రధాన కార్యదర్శి మాడేమోని శ్రీను, మాజీ ఉప సర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్ యాదయ్య, గోపాల్, గోవర్ధన్, దశరథం, హన్మంతు, శేఖర్, వెంకటయ్య, నర్సింహులు, ఆంజనేయులు, రవి కుమార్, శ్రీకాంత్, తిర్మలపూర్ నర్సింహులు నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో బీఆర్ఎస్‌కి దెబ్బ మీద దెబ్బ..!

- బీఆర్ఎస్‌ను వీడిన ముగ్గురు నాయకులు
- ఆందోళనలో అధికార పార్టీ నాయకులు

నవతెలంగాణ -కల్వకుర్తిటౌన్

కల్వకుర్తి నియోజవర్గంలో బలమైన నాయకునిగా పేరుపొందిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతోపాటు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ సైతం అధికార పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినప్పటికీ అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వడం లేదంటూ తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఇలా ఒకరి వెంట ఒకరు ముఖ్య నాయకులు పార్టీ వీడుతుండడంతో నియోజకవర్గంలో అధికారపార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ప్రస్తుతం అధికార పార్టీలో కొనసాగుతున్న పలువురు ముఖ్య నాయకులలో సైతం తీవ్రస్థాయిలో విభేదాలు నెలకొని ఉన్నాయి ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చేసుకుంటాయోనన్న ఆందోళన కిందిస్థాయి కార్యకర్తలలో నెలకొంది. ఇటీవల కడ్తాల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశం అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎదుటి ఇద్దరు ముఖ్య నాయకులు ఘర్షణకు దిగి ఒకరి కాలర్ ఒకరు పట్టుకుని కొట్టుకునే స్థాయికి చేరుకున్నారు. ఈ పరిణామాలతో పార్టీ నాయకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.



-రెండు మూడు రోజుల్లో కాంగ్రెస్ లో చేరనున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

జైపాల్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తో పాటు, పలువురు ముఖ్య నాయకులు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు మూడు రోజుల్లో ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అనంతరం వారం రోజుల తర్వాత కల్వకుర్తి పట్టణంలో దాదాపు 50 వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించుకున్నారు.

గతంలో ఎప్పుడు లేని విధంగా కల్వకుర్తి నియోజకవర్గం లో అధికార బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది ఎన్నికల సమయంలో ముఖ్య నాయకులందరూ ఒకరి తర్వాత ఒకరు పార్టీ వీడి పోతుండడంతో అధికార పార్టీ నాయకులు కలవర పడుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మరోసారి పార్టీ టికెట్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పలువురు ముఖ్య నాయకులు జైపాల్ యాదవ్ టికెట్ విషయంలో పునరాలోచించాలని దాదాపు నెల రోజులపాటు పార్టీ అధిష్టానానికి గడువు ఇచ్చినప్పటికీ అధిష్టానం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.



ప్రభుత్వ పథకాల ఆశ చూపి మభ్యపెట్టె ప్రయత్నం

సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి గురించి గానీ పార్టీ కార్యకర్తల గురించి గానీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ఎన్నికల సమయంలో ప్రభుత్వ పథకాల ను ఆశ చూపి మరోసారి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దళిత బంధు పథకంలో పలువురు దళిత యువతను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది యువకులు దళిత బంధు పథకం కోసం ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు జైపాల్‌యాదవ్‌తో అంటి ముట్టనట్లు ఉన్న పలువురు నాయకులకు సైతం ఏదో ఒకటి చెప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు వారు ఎన్నికలలో మనస్ఫూర్తిగా పనిచేస్తారా లేదా అనేది తేలాల్సి ఉంది.

కాంగ్రెస్ పార్టీ టికెట్టు కసిరెడ్డి నారాయణరెడ్డి కే

అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ టికెట్టు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పలు సర్వేలలో నారాయణరెడ్డి ముందు వరుసలో ఉండడంతో ఆయనకు టికెట్టు ఇవ్వడానికి పార్టీ అధిష్టానం నిర్ణయించుకున్నట్లు ప్రచారం సాగుతుంది. మరి కొంతమంది అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది.



డీటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

- అక్టోబర్ 15 16 17 తేదీలలో డీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజితోత్సవ మహాసభలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

డిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజితోత్సవ మహాసభలు అక్టోబర్ 15 16 17 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య తెలిపారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఈ మాసభల ప్రచార పోస్టల్ ఆవిష్కరించి అనంతరం మాసబల జయప్రద కోసం సంఘం నాయకులకు దిశా నిర్దేశకం చేశారు. 3 రోజులపాటు జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్ లో జరిగే మహాసభలకు పెద్ద ఎత్తున రాష్ట్రం నలుమూలల నుండి ఉపాధ్యాయులు తరలి వస్తారని తెలిపారు. మంచి ప్రభుత్వ బడి, మంచి విద్య ప్రజలందరి హక్కు అనే ప్రధాన అంశంపై ఈ సభలు జరగబోతున్నాయని ఈ సభల ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ప్రొఫెసర్ హరగోపాల్ గారు ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షోభంలో కూరుకుపోయిన విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యారంగ సమస్యలను చర్చించడానికి మహాసభలు వేదిక కాబోతున్నాయని ఈ సభలలో డాక్టర్ వికాస్ గుప్తా జాతీయ విద్యా విధానం 2020 ఉన్నత విద్యారంగంలోని సవాళ్లు, ఎన్ వేణుగోపాల్ సంక్షుబిత సమాజంలో రాజకీయ ఆర్థిక పరిస్థితులు, కన్నెగంటి రవి వ్యవసాయ రంగం రైతాంగ ఉద్యమాలు, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు, కే శ్రీనివాస్ ప్రజాస్వామ్యంలో ప్రసారమాధ్యమాల పాత్ర, ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే సాహిత్యం మహిళలు, పి వరలక్ష్మి సాంస్కృతిక రంగంలో తిరోగమన ధోరణులు, డి రమేష్ పట్నాయక్ జాతీయ విద్యా విధానం 2020 పాఠశాల విద్యారంగంలోని సవాళ్లు, ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ కార్పొరేటీకరణలో దళితులు ఆదివాసీలు అనే అంశాలపై ప్రసంగిస్తారని ఈ ప్రసంగపాఠాల నుండి ఉపాధ్యాయులు అవగాహన చేసుకొని విద్యారంగ అభివృద్ధికి మరింత పాటుపడే అవకాశాలు ఉంటాయని ఈ సభలలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని భాగస్వాములై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు ఆదిత్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రవీందర్ గౌడ్, వామన్ కుమార్ సంధ్యారాణి, శేఖర్ రెడ్డి, రఫీ కురుమయ్య ,ప్రభాకర్ ,నర్మదా తిమ్మప్ప, పాల్గొన్నారు.

ప్రధానికి ఈ ప్రాంతం అంటే ద్వేషం: మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రధానమంత్రి మోడీ కి ఈ ప్రాంతం అంటే ద్వేషమని, మహబూబ్ నగర్ కు వస్తాడు పోతాడు కానీ ఈ ప్రాంతానికి చేసేది మాత్రం ఏమీ ఉండదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయోదా హామీ ఇచ్చి ముచ్చటగా మూడుసార్లు మోసం చేశారని... మళ్లీ ఈ ప్రాంత ప్రజలను వంచించేందుకు ఆయన మరోసారి వస్తున్నారని విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో బీసీ వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1 లక్ష సాయానికి సంబంధించిన చెక్కులను 11 మంది లబ్ధిదారులకు, మైనారిటీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1 లక్ష సాయానికి సంబంధించిన చెక్కులను 23 మంది లబ్ధిదారులకు అందజేశారు.సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ బీసీ ప్రధానమంత్రి అయినా బీసీలకు మోడీ చేసిందేమీ లేదని తెలిపారు. తాము నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి అభివృద్ధి సంక్షేమం కోసం



కష్టపడుతున్నామని... కానీ ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల మధ్యకు వస్తూ కులం మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లను కొల్లగొట్టేందుకు బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు అన్వర్ పాషా, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీంద్రనాథ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్ రెడ్డి, నవకాంత్, కౌన్సిలర్ అంజాద్,పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు సీపీఐ(ఎం) ఖండన

మహబూబ్ నగర్ : ఆదివారం ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభ నేపథ్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,జడ్చర్లలో జిల్లా కమిటీ సభ్యులు జగన్ ,దీపా నాయక్ సత్యయ్యలను తదితర పార్టీ కార్యకర్తలను అక్రమంగా ఉదయాన్నే పోలీసులు అరెస్టు చేయడానికిఅరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కు తుందన్నారు. ప్రధానమంత్రి మోడీ పాలమూరు ఉమ్మడి జిల్లాకు చేసిందేమీ లేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించలేదన్నారు. నవో దయ పాఠశాలను కు అనుమతి ఇవ్వలేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యవహార శైలి బాగాలేదన్నారు. కాంగ్రెసు ఇతర పార్టీల నాయకులను కార్యకర్తలను కూడా ప్రజాస్వామికంగా అరెస్టు చేయడాన్ని ఆయన



ఒక ప్రకటనలో పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. మహబూబ్‌నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, సిరాజ్ కాద్రి యూసుఫ్ అలీ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఉంచారు.

జడ్చర్ల : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకులను ముందస్తు గా జడ్చర్ల పోలీసులు అరెస్టు చేశారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య, దీప్లనాయక్ ,జగన్ బాగి కృష్ణయ్య, ఆకుల వెంకటేష్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- బాలానగర్

సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పోస్టరును ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో ఆవిష్కరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి గత నెల 17న తుక్కుగూడలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన విజయభేరిసభలో ముఖ్యఅతిథిగా సోనియా గాంధీ విచ్చేసి ఆమె ప్రకటించిన 6 గ్యారంటీల పోస్టర్‌ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి బాలానగర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జడ్చర్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయిక్ టీపీసీసీ ప్రతినిధి నందమూని దత్తాత్రేయ , డిస్టిక్ సేవాదళ్ ప్రెసిడెంట్ జి రాజేష్ రెడ్డి, అనుబంధ మండల ప్రెసిడెంట్స్,రాఘవేందర్



యాదవ్, అనసూయ, బద్రునాయక్, నరసింహారెడ్డి,యాదయ్య , మహేందర్, రఫీక్, మండల్ నాయకులు జి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటానాయక్ , జంగయ్య యాదవ్ , భాస్కర్ నాయిక్ , బాబు నాయిక్, అరుణ్ రెడ్డి నూతన 37 విలేజెస్ ప్రెసిడెంట్స్ మండల నాయకులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలతో ఆశాల వినూత్నంగా నిరసన

- ఏడవ రోజుకు చేరిన ఆశల సమ్మె
- నెలకు 18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలి
- ఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె 7వ రోజు చేరిన సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఆదివారం టీటీడీ కళ్యాణమండపం దగ్గర టౌను ఆశ వర్కర్లు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ నెలకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రకారం వేతనం నిర్ణయించాలని కోరారు. సీఎం కేసీఆర్ గతంలో ఆశ వర్కర్లకు మోసం చేశాడని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆశ





వర్కర్ల జిల్లా కార్యదర్శి సాధన, భాగ్య ,మహాలక్ష్మి ,సౌజన్య ,మహాలక్ష్మి ,మల్లేశ్వరి, చంద్రలేఖ పద్మ, యాదమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కళ్ళకు గంతలతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి.సత్తయ్య, జిల్లా సీనియర్ నాయకులు భాగి కృష్ణయ్య, శివ లీల, నర్సమ్మ, సుగుణ, సునీత, శ్రీదేవి, మయూరి, సునీత, ప్రభావతి, జయలక్ష్మి, సమంత, ఇంద్ర,శ్యామల, సుధారాణి, మహేశ్వరి ,కవిత,జయమ్మ, మేఘమాల పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఆశల సమ్మె ఏడవ రోజుకు చేరింది వారు కండ్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ విజయలక్ష్మి , ఆశ వర్కర్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన పోలేపల్లి శంకరయ్య అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన టీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ముస్తాఫా, శేఖర్, రమేష్, రాజేందర్‌రెడ్డి, శేఖర్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులందజేత



నవతెలంగాణ- జడ్చర్ల

సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ. జడ్చర్ల పట్టణ పరిధిలోని యువతకు ఎల్ఎల్ఆర్ లైసెన్సులను అందచేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. జడ్చర్ల నియోజకవర్గం యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు.అర్హులందరికీ లైసెన్సులు అందజేయాలనే సదుద్దేశంతో సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను పంపిణీ ప్రారంభించారు. ఈ మేరకు పట్టణ యువతి యువకులకు చంద్రగార్డెన్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి చేతుల మీదుగా లెర్నింగ్ లైసెన్స్ పూర్తిచేసుకున్నా వారికి (ఎల్.ఎల్.ఆర్) లైసెన్స్ కాపీలను అందచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, పట్ల ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి మూడ డైరెక్టర్లు, శ్రీకాంత్, ఇమ్ము మార్కెట్ డైరెక్టర్ లు కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి ,దేశావాలి సతీష్ కుమార్, ఆలూరు శశికిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, రామ్మోహన్, సిఎల్ఆర్ సేవా సమితి అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, ఆర్టీవో ఏజెంట్ శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్.

రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చెర్కల్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలన్నీ పూర్తి చేసుకుంటున్నామని ఆయన అన్నారు. కుచర్కల్ గ్రామంలో ముదిరాజ్ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ వైద్య సబ్ సెంటర్ ను ప్రారంభించారు. గౌడ సంఘానికి శంకుస్థాపన చేశారు .ఇలా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇక్కడ లేని విధంగా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఫాలో అభివృద్ధి భవనాలను ప్రారంభ మయ్యాయని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ సుధా రాణి ఆనంద్ గౌడ్ .సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి .ఎంపీపీ సుశీల రమేష్ నాయక్. జెడ్పిటిసి మోహన్ నాయక్. మాజీ ఎంపీపీ ఏ నరసింహులు .తోపాటు పలువురు ఆయన వెంట ఉన్నారు

సీఎం కేసీఆర్ హామి అమలు కోసం ....
డీఎస్సీ 2008 - అభ్యర్థుల సత్యాగ్రహ దీక్ష

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబుబ్ నగర్ ఆర్ సి ,అక్టోబరు 1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సెలెక్టు అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలని 2008 -డీఎస్సీ నిరుద్యోగులు కోరారు ,ఆదివారం హైదరాబాద్ లోని ఇందిరాపార్కు లో డిఎస్సి-2008 డీ-ఈడీ మెరిట్ క్యాడిడేట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సీఎం కేసీఆర్ హామి అమలుకై సత్యాగ్రహ దీక్ష " కార్యాక్రమానికి మహబుబ్ నగర్ జిల్లా అభ్యర్థులు భారిగాతరలివెళ్లారు. ఈ సందర్భంగా 2008 -డిఎస్సి అభ్యర్థులు మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ 2016 లో వరంగల్ సభతో ఇచ్చిన హామీ నెరవేర్చి 2008 -డిఎస్సి అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలని కొరారు .ఒకప్పుడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఇప్పుడు అధికారంలో ఉన్న నాయకులు మెము చేసిన న్యాయ పోరాటానికి మద్దతు తెలిపారని ఇప్పుడు నిరుద్యోగులను పట్టించుకోక పోవడం విడ్డురమన్నారు. గౌరవ రాష్ట్ర హైకోర్టు మరియు సుప్రీమ్ కోర్టు తీర్పులు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ కోర్టుతీర్పును నీరు గార్చుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చెశారు . పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఇదే 2008 -డిఎస్సి అభ్యర్థులకు 2021 లో ఎంటియస్ విధానంలో ఎస్జీటీలుగా ఉద్యోగాలు అక్కడి ప్రభుత్వ కల్పించిందన్నారు.ఆదే స్ఫూర్తితో తెలంగాణ బిడ్డలైన మాకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని అభ్యర్థులు కొరారు . కార్యక్రమంలో జిల్లా డీఎస్సీ అభ్యర్థులు బాల్ రాజ్ ,దేవేందర్ ,హాజిషరీప్ ,గద్దె మల్లేశ్ , కృష్ణవేణి ,సుజాత ,మన్సూర్ అలీ ,నరేశ్ ,యదయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ 6
వనపర్తి
సోమవారం | అక్టోబర్ 02. 2023 | www.navatelangana.com

రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి



నవతెలంగాణ - మదనాపురం
రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని సర్పంచ్ టికే శారదకృష్ణ అన్నారు.మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం ఆ గ్రామ యువకులు 41మంది నేడు గాంధీ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన న్యూ లైఫ్ సొసైటీకి సర్పంచ్ అధ్వర్యంలో రక్తదానం చేశారు.అనంతరం సొసైటీ సిబ్బంది వారికీ మంచి సలహాలను కల్పిస్తూ రక్తదాన సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరస్వతి, రాంచందర్,పంచాయతి కార్యదర్శి, గ్రామ యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ

- ప్రణాళికాబద్దంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి
- హైదరాబాదులో వనపర్తి వాసులతో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- వనపర్తి
సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని మాదాపూర్ ప్లాటినం హైట్స్ లో 2500 మందితో నిర్వహించిన హైదరాబాదులోని వనపర్తి వాసుల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పల్లెల నుండి పట్టణాలకు వలసలు ఆగి.. పట్టణాల నుంచి పల్లెలకు వస్తున్నారని మంత్రి చెప్పారు. హైదరాబాద్ లో స్థిరపడ్డ వారంతా తెలంగాణ వచ్చిన తరువాత గ్రామాల్లో వచ్చిన మార్పులను గుర్తించాలన్నారు. తాగునీటికి లేక తల్లడిల్లిన స్థితి నుండి ఇంటింటికి నల్లా నీటితో పాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వనపర్తి జిల్లా అయిందని, లక్ష ఎకరాలకు పైగా సాగునీరు వస్తున్నదని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, మత్స్య, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటయ్యాయన్నారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా 600 పడకల ఆసుపత్రి రూపుదిద్దుకుంటున్నదన్నారు. విద్య, వైద్యం, కరంటు, రవాణ, వ్యవసాయం, ఉపాధి రంగాలు అన్నింటిలో అగ్రస్థానంలో నిలిచామన్నారు. వలస వెళ్లిన పరిస్థితి నుండి నేడు మన గ్రామాలకే వలస వచ్చే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఆసరా ఫించన్లతో గ్రామాల్లో ఉన్న వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృత్తి కార్మికులకు అండగా నిలుస్తున్నామన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. జరుగుతున్న అభివృద్ధి కొనసాగించేలా కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని జిల్లా వాసన అభ్యర్థించారు.

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీ లు

- మాజీ మంత్రి జూపల్లి
- సోనియమ్మ మాట ఇచ్చింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.



నవతెలంగాణ- చిన్నంబావి
.చిన్నంబావి మండలం వెల్ టూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారులి ఆరు గ్యారెంటీ లను గ్రామ ప్రజలకు, మహిళలకు వివరిస్తూ వాటి వలన సామాన్య ప్రజలకు ఏ విధంగా లబ్ది చేకూరుతుందో వివరించారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా విజయ భేరి సభలో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆరు గ్యారెంటీ లను ప్రకటించారు అని,రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క లబ్దిదారులకు ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని జూపల్లి గారు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జూపల్లి గారి దృష్టికి వివిధ సమస్యలను తీసుకు వస్తు గ్రామంలో ఇందిరమ్మ ఉన్నప్పుడే మాకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే ఇప్పటికీ ఉన్నాయని వారు అన్నారు. ఏదైనా దవాఖాన కు పోతే ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే చూయించుకుంటున్నామని, అలాంటి మంచి పనులు మరింత ఎక్కువ సహాయపడేల చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తామని ఆనాటి సంక్షేమ పథకాల వల్ల వారు పొందిన లబ్దినీ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నం బావి మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

5న ఢిల్లీ ర్యాలీని జయప్రదం చేయండి



నవతెలంగాణ- వనపర్తి
మహిళా హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ ఐదు న ఢిల్లీలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా లక్ష్మీ నరసింహ కాలనీ లో జాత ఆదివారం చేత నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మీ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు మహిళా హక్కులకు రక్షణ భద్రత కల్పించాలన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. కేరళ, తమిళనాడు తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పని దినాలు సంవత్సరానికి 200 చేయాలన్నారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికై పేదలకు కేంద్ర ప్రభుత్వం పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5,50,000 ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 125 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రేణుక, కవిత , రంజాబి, పార్వతి, సుశీల, చింతకుంట చంద్రమ్మ, నాగలక్ష్మీ, లావణ్య, జ్యోతి, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి జూపల్లి పరామర్శ



వీపనగండ్ల: మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు గ్రామానికి చెందిన పాండురంగయ్య చారి, మధుగని బాలయ్యలను కలిసి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా రాజా బాబు చారి భార్య చనిపోవడం జరిగింది, రెండు రోజుల క్రితం గోవు బాబు రెడ్డి మృతి చెందాడు. వారి కుటుంబాలను పరామర్శించారు అదేవిధంగా గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన శ్రీకాంత్ను పరామర్శించారు. క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన వ్యక్తం అలివేల కుటుంబ సభ్యులను మంచి ధైర్యం చెప్పారు. అదేవిధంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో వినాయకునికి పూజలు నిర్వహించారు. వీరి వెంట ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్, మాజీ కొల్లాపూర్ మార్కెట్ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ వెంకటయ్య, రవీందర్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, గోపి, కావలి, మహేష్, పాల్గొన్నారు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఊరంతా శ్రమదానం



నవతెలంగాణ- పాన్‌గల్
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శ్రమదానం కార్యక్రమం భాగం పానగల్ మండలంతెల్లరాళ్లపల్లి తండాలో ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం ఐద్వ మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. గ్రామ సర్పంచ్ శాంతమ్మ తెలంగాణ గిరిజన జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక ప్రారంభించారు అనంతరంగ్రామంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిచ్చి ముక్కులు తొలగించడం, రోడ్లుడ్రైనేజ్,పరిశుద్ధం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతమ్మ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రం శ్రమదానం అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు ప్రజలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మదా, మహిళా సంఘాలు నాయకురాలు శాంతమ్మ ,సాలమ్మ, నీలమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి '

వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి సహకారంతో మండలంలోని పుల్గర్ చర్ల గ్రామ అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు, గ్రామ సర్పంచ్ ఎద్దుల అరుణ, భర్త, ఎద్దుల సురేందర్ రెడ్డి అన్నారు గ్రామంలో ఆదివారం రోజు స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ కెనాల్ ద్వారా బుసిరెడ్డిపల్లి, నాగవరం, శ్రీరంగాపురం, రంగవరం, పుల్గర్ చర్ల గ్రామాల రైతులకు సాగునీరు సరిగా అందడం లేదని అందడం లేదని కాల్వలో జమ్మగడ్డి, మట్టిపూడకపోవడం జరిగిందన్నారు. ఈ విషయంపై కొల్లాపూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారి సహకారంతో హిటాచి తో మట్టిని జమ్ము గడ్డిని తొలగించి సాగునీరు అందించేందుకు చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామ రైతులకు వేరుశనగ మినుములు పెసర్లు పంటలు 1200 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్న చెరువుకు కాలువ ద్వారా నీరు వదిలి చెరువు ఆయకట్టు కింద ఉన్న 200 ఎకరాల్లో సాగు చేసిన వరి పంటలకు సాగునీరు అందడం జరుగుతుందన్నారు గత పాలకుల హయాంలో గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుండేదన్నారు ఈ విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు విస్తరణకు ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. విధంగా రోడ్డుపక్కల డ్రైనేజీ పనులకు 90 లక్షలు విడుదల చేశారని గుర్తు చేశారు. పుల్గర్ చర్ల గ్రామం నుంచి శ్రీరంగాపూర్ వరకు సీసీ రోడ్డు రెండు కిలోమీటర్ల మేర చేపట్టడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో, గ్రామ రైతు బంధు అధ్యక్షులు కోదండం, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ, వార్డు మెంబర్, నరేష్ యాదవ్ బాలస్వామి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతయ్య, నాయకులు , గాలెన్న, భాస్కర్ రెడ్డి, బత్తుల నరసింహ, గణేష్ యాదవ్, జానకి రాముడు, సుభాన్ బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు

మహిళల హక్కుల కోసం సంఘటితం కావాలి

నవతెలంగాణ -వనపర్తి
మహిళల హక్కులు, దారుణాలపై పోరాటానికి గ్రామాల్లో సంఘాలను ఏర్పాటు చేసుకొని మహిళలు సంఘటితంగా పోరాడాలని భారత మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ కోరారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వనపర్తి లో అక్టోబర్ 5న భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు దక్కటం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళల ఓట్ల కోసమే తెచ్చారన్నారు. చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 52 శాతం ఉన్న బీసీ మహిళలకు 33శాతం మహిళ రిజర్వేషన్ బిల్లులో రిజర్వేషన్ లేకపోతే దారుణమన్నారు. . అక్టోబర్ 5న జరిగే జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సృజన ముఖ్య అతిథిగా పాల్గొంటారని పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్ర కుర్మయ్య ,మండల కమిటీ సభ్యుడు పెద్ద హనుమంతు, చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పంపిణిలో అవకతవకలు ఉండరాదు

- పరిశీలించిన అదనపు కలెక్టర్ తిరుపతి రావు



నవతెలంగాణ - మదనాపురం
డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్లను ఆయన ఆదివారం నాడు పరిశీలించారు.ఈ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీష్ రావ్ ఇండ్లను ప్రారంభిస్తున్నందున అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని స్థానికులకు సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ అశోక్ కుమార్,ఏఈ నరేష్, సర్పంచ్ రామ్ నారాయణ,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట్ నారాయణ,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు వడ్డే రాములు,సీనియర్ నాయకులు గోపిస్వామి,దేశీ వెంకటేష్, శంకర్ ప్రసాద్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నివారణ కు అధికారులు చర్యలు చేపట్టాలి





నవతెలంగాణ- వనపర్తి
డెంగ్యూ మలేరియా జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో డెంగ్యూ జ్వరాల విజయంంం దిస్తున్నాయని, ఇటీవల పట్టణాల్లో డెంగ్యూ జ్వరం బారినపడి చాలామంది అనారోగ్యానికి కారణం మై ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. వనపర్తి పట్టణంలో 33 వార్డులలో రోడ్లపై చెత్త పేరుకపోవడం డ్రైనేజీలో చెత్త వీధులలో ఇండ్ల చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో చెట్లు పెరిగి దోమలకు నిలయంగా మారుతుంది అన్నారు. ఈ జ్వరాల సీజన్ సమయంలో సంబంధించిన మున్సిపల్ శాఖ అధికారులు దోమల మందు పిచికారి చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా వీధుల్లో డ్రైనేజీల్లో వీధి పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు దోమల మందు పిచికారి చేసి దోమల నివారణ చర్య చేపట్టాలని అన్నారు ప్రభుత్వం ప్రవేటు కళాశాలలో పాఠశాలలో విద్యార్థులు డెంగ్యూ మలేరియా బారిన పడకుండా ఆయా విద్యా సంస్థల పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్య చేపట్టాలని కోరారు.ప్రతిఇంటికి ఆరోగ్యశాఖ డెంగ్యూ సర్వే నిర్వహిం చాలన్నారు.

ముస్లిం మైనార్టీల ర్యాలీ



నవతెలంగాణ -ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో ఆదివారం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో పట్టణములలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా పట్టణంలో ప్రధాన విధాల కుండా మైనార్టీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, రియాజ్ అలీ, అన్వర్ పాష్, మహమ్మద్ కాజా, రఫీక్ ఎస్ఐ నరేందర్ గోపాల్ ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ , ఎస్సై నరేందర్,మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్ట్ ల సమస్యలపై టీయూడబ్ల్యూజే పోరాటం

నవతెలంగాణ- వనపర్తి
దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలనే, డిమాండ్లతో గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 న, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్రంలో జర్నలిస్టులు విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూ జేఐ జేయు జిల్లా అధ్యక్షులు జి మధు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిడి మాధవరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు అన్ని జిల్లాల కేంద్రాల్లో, డివిజన్, నియోజక వర్గ కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ పిలుపునిచ్చారని పోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తప్పనిసరిగా ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాలు ఆయా మండలాల నియోజకవర్గ జిల్లా పరిధిలో నిర్వహించి మన నిరసన తెలియజేసి న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. కలెక్టర్ కు, తాసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని సూచించారు.

పిచ్చి మొక్కల తొలగింపు



నవతెలంగాణ -వీపనగండ్ల
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఆదివారం రోజు ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆస్పత్రి సిబ్బందితో , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి ఆరోగ్య కేంద్ర పరిసరాలను ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేపట్టారు స్వచ్ఛత సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరసింహారెడ్డి డాక్టర్ రాజశేఖర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛత సర్వేక్షన్ కార్యక్రమం

నవ తెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖనాపురం నందు ఆదివారం మున్సిపల్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ, స్వచ్ఛత సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వార్డు ప్రజలకు తడిచేత్త ,పొడి చెత్త పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కమీ సనర్ నాగరాజు ,వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్య ,టిఆర్ఎస్ నాయకులు ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం చేసిన " మేఘా రెడ్డి "



రేవల్లి : గోపాల్ పేట్ మండల పరిధిలోని పోలిక పహాడ్ గ్రామానికి చెందిన మండడి శాంతయ్య వాల్మీకి, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం శాంతయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న " తుడి మేఘా రెడ్డి " సత్య శీలా రెడ్డి గారితో రూ. 5 వేలు పంపించారు. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను కలిసిన సతశీలారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కుటుంబ సభ్యులకు మేఘారెడ్డి ఎప్పుడు అండగా ఉంటాడని ఈ సందర్భంగా వడ్డేమాన్ వెంకటస్వామి మరియు పిట్టల అబ్దుల్లా, ఏదుట్ల రవి, నల్లబోతుల బండలయ్య, నల్ల బోతుల శివకుమార్, బొగ్గు లక్ష్మయ్య, నల్లబోతుల శాంతయ్య, వడ్డేమాన్ శివ, నలబోతుల కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



రేవల్లి : మండల కేంద్రంలో సమ్మె 21వ రోజుకు అంగన్వాడీ ఉద్యోగాలు నిరవధిక సమ్మె చేరుకున్నది. 21 రోజులు గడుస్తున్న తమ పోరాటాలపై ఏ మాత్రం పరి ష్కారం కావడం లేదు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, మా యొక్క హక్కుల కోసం పోరాడుతున్నామని అంగన్వాడి టీచర్లు తెలిపారు.ప్రభుత్వం వ్యవహరిస్తున్న మా పట్ల మొండి వైఖరి విడనాడాలి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రుణమాఫీకి రైతులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకర్లు : సిపిఐ

వనపర్తి : లక్ష రూపాయల రుణమాఫీ వ్యవహారంలో కొందరు బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ విమర్శించారు. ఆదివారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018 ముందు లక్ష రూపాయల లోపు పంట రుణాలు అన్నింటిని మాఫీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ చాలామందికి మాఫీ కాలేదని కట్టమని రైతులకు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు.రుణమాఫీ డబ్బు బ్యాంకులకు పంపాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనని, అందుకు రైతులను బాధ్యులను చేస్తూ నోటీసులు ఇవ్వటం సరికాదన్నారు. నోటీసులు ఇచ్చి వేధించకుండా బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు..సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, మండల కమిటీ సభ్యుడు పెద్ద హనుమంతు, చిన్న హనుమంతు పాల్గొన్నారు.

గాంధేయవాదం - ఆధునిక భారతం

ఓ గాంధీ మహాత్మా! స్వేచ్ఛావాయువులే నీ ఊపిరి
నిత్య సత్యప్రవచనమే నీ నినాదం
నీలోని అహింసావాదం - మానవాళికొక వేదం
నీ సందేశమే భారతావనికి దివ్యతేజం
ప్రచారం కోసం కాదు నీ వేషం
ఒక ఆవేదన నిన్ను వేయించింది ఆ వేషం
ఆ ఆవేశమే అయింది స్ఫూర్తి ప్రదాయకం
అదే భారతీయతకు నిలువెత్తు దర్పణం
నీ అంతరంగం హరించిన మతమౌఢ్యపు విషం
మత సామరస్య అంకురార్పణకు ప్రథమ సోపానం
పవిత్ర లక్ష్యంతో నీవు చేసిన సత్యాగ్రహం
ఉపవాస దీక్షలతో చిక్కి శల్యమైన నీ శరీరం
శిబి చక్రవర్తి త్యాగనిరతికే ఓ ఆభరణం
బ్రిటీష్ల స్వైర విహారంలో పునీతమైన నీ కఠోర తపస్సు
కలియుగంలో నీవు ప్రవచించిన ధర్మ శాసనం
ఒక్కసారి నీ స్వప్న భారతిని స్పృశించు మహాత్మా!
నీ ఆత్మక్షోభించి విలపిస్తే నన్ను మన్నించు మహాత్మా!
నీ భరత సంతతి దుస్థితి నిన్ను దహిస్తుంది
నీ గుండె బరువై నిన్ను నిలదీస్తుంది!
వీధికొక రౌడీ వాడకొక దొంగ - నిత్యం ఒక సత్యం హత్య
వ్యవస్థ చట్రం అసమర్థుల చేతిలో ఒక కీలుబొమ్మ
అధికార దాహం అది దాటని హద్దులేదు
రాజకీయం నేడు - దుష్టచింతనకు మారుపేరు
విశృంఖల స్వేచ్ఛ - నాగరికతను పాతరేసిన వాంఛ
అర్ధరాత్రి ఒంటరి ప్రయాణం - అలనాటి నీ కల
అది శవమై అరణ్యంలో ఆర్తనాదం
ఆసిడ్ దాడుల్లో అబలల హాహాకారాలు
జలయజ్ఞంలో ధనయజ్ఞం చేసే జలగలు
ఆడియోలు, వీడియోలు అందలమెక్కిన స్టూడియోలు మన టీ.వీలు
జనజీవన నవనాడుల్ని నిర్బంధించే సుడిగుండాలు
ఏ ఛానెల్ ప్రభుత్వ ఆధీనంలో లేదు-నేటి నిజం రేపటి అబద్ధం.
ఆధునిక మతాల సారం-ఆలయాల్ని కూల్చే వికృత వైషమ్యం
గతించిన చరిత్రలో బుసకొట్టిన విషనాగులు నవసమాజాన్ని
పీడించే దుష్ట ఆలోచనలు
వీధి రౌడీలను మరిపించే వీర విహారం
ప్రజాసంక్షేమ ప్రణాళికల ఆవిష్కరణలు
నిలువెల్లా విషపూరిత నిర్భాగ్యులం
నీ దృక్కుల అమృతంతో పునీతులం
నీ బోసి నవ్వు స్వచ్ఛత - పసిపాపల్ని లాలించే శుద్ధత
విశ్వమానవ వినీలాకాశంలో నువ్వొక ధృవతార
మానవాళి సంక్షేమ జపమే నీ ఆలోచనాధార
దేశాధినేతల స్ఫూర్తి ప్రదాతా!

(2వ అక్టోబర్, గాంధీ జయంతి నేపధ్యం)
కే.లక్ష్మణ్ గౌడ్ ,లుంబిని
మహబూబ్ నగర్ ,9704930509

నవతెలంగాణ
నాగర్ కర్నూల్
3
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

వంట-వార్పుతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో వంట- వార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కేసీఆర్ అసెంబ్లీలో ఇప్పుడు వస్తున్న వేతనానికి అదనంగా రూ.2వేలు పెంచుతున్నట్లు 2022 మార్చ్ 25న ప్రకటించి సంవత్సరన్నర అవుతున్న నేటికీ అమలు కాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఎలా బతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు రాక 8నెలలుగా బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోపాసు లక్ష్మణ్, ప్రాజెక్టు కార్యదర్శి డి చంద్రకళ, మధ్యాహ్న భోజన కార్మికులు సరస్వతి, పుష్ప, గీతా, రాణి, లక్ష్మీ, దేవమ్మ, పద్మ, రాములమ్మ ప్రశాంతి పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది : జూపల్లి



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అసెంబ్లీ పరిశీల కులు వాసుదేవ మూర్తి, రాజు జమ ఖండికర్ పాల్గొన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని, వచ్చే ఎన్నికల్లో కొల్లాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జూపల్లి అన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక ..



పెద్దకొత్తపల్లి : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్న కారుపాముల గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు ఆదివారం ఎమ్మెల్యే గెస్ట్ హౌస్‌కి వెళ్లి బీఆర్ఎస్‌లో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భూ సమస్య పరిష్కరించాలని హరీష్ రావు వినతి



వెల్దండ : మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ శివారులోని 1800 ఎకరాల ఓఆర్బీ భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంత్రి హరీష్ రావుకు వెల్దండ మండల కేంద్రంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, మర్రిగుంత తండా వాసులు వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ : మండల పరిధిలోని నారాయణ్‌పూర్ గ్రామానికి చెందిన గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపటారు. హైదరాబాద్ అమీర్ పేట్‌లోని రాష్ట్ర ఫుడ్ కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది కలసి పదవి బాధ్యతలు తీసుకున్నారు. కమిషన్ చైర్మన్ నియామకం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, జిల్లా మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి నైపుణ్యాన్ని మెరుగుపరచడం అరచేతిలో 'విశ్వ' విద్యాలయం



కందనూలు : పరుగులు పెట్టే మానవ ప్రపంచానికి ఎప్పుడూ తొందరే. ఎంతటి విద్యావంతులు అయినా 'నైపుణ్యం' ముఖ్యం. విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వార స్వాగతం ఖాయం. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ నాగర్‌కర్నూల్ నందు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నమోదై ఉన్నా కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో-ఆర్డినేటర్ యు.నాగేశ్వరావు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమములో కో-ఆర్డినేటర్ యు.నాగేశ్వరావ, ప్రాజెక్టు లీడ్స్ ఎండి.సాదిక్, జి.సూరిబాబు పాల్గొని మొత్తము 130మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

'పదవిని అడ్డుపెట్టుకొని కోట్లు వసూలు చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు'

కొల్లాపూర్ : పదివిని అడ్డుపెట్టుకొని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోట్లు వసూలు చేస్తున్నారని కొల్లాపూర్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు డీకే మాదిగ ఒక ప్రకటనలో రేవంత్ రెడ్డి పనితీరును తీవ్రంగా ఖండించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాబోయే ఎలక్షన్‌లో కాంగ్రెస్ టికెట్ల విషయంలో కేవలం రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ రెడ్డి సామాజిక వర్గానికి, పది ఎకరాల భూమి ఉంటే, టికెట్ ఇస్తానని చెప్పడంలో అతని ఆంతర్యమేమిటో అర్థమవుతుందని కొల్లాపూర్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు డీకే మాదిగ ఒక ప్రకటనలో రేవంత్ రెడ్డి పనితీరును తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి కేవలం డబ్బు సంపాదించుకోవడానికి కాంగ్రెస్‌లోకి వచ్చి టీపీసీసీ అధ్యక్ష పదవిని అప్పుడు ఉన్న తెలంగాణ ఇన్చార్జి మాణిక్రావు ఠాగూర్ వారికి ముడుపులు చెల్లించి టీపీసీసీ అధ్యక్ష పదవి పొంది, సీనియర్స్ మాట లెక్కచేయకుండా తానే ఒక నియంతలాగా వ్యవహరిస్తూ ఒక ఎమ్మెల్యే సీటుకు 10కోట్లు వసూలు చేయడంలో అతడు ఎంతకు దిగజారాడో తెలంగాణ ప్రజానీకం అర్థం చేసుకోవాలని డీకే మాదిగ అన్నారు. బడుగు బలహీన వర్గాల నేత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు నియంత నిరోవ మోడి అని మాట్లాడిండు కదా, మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి నియంతన, నీరవ్ మోడీనా ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించుకొని మాట్లాడితే తన పదవికి గౌరవం ఉంటుందన్నారు. 2023-24 ఎలక్షన్లో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం. అదే రకంగా ఎవరు ఎన్ని ఎత్తుగడలేసినా కొల్లాపూర్ నియోజకవర్గంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయమని డీకే మాదిగ ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం : ఎమ్మెల్యే



ఉప్పునుంతల : మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మండల కేంద్రానికి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.83లక్షల ప్రొసీడింగ్స్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అచ్చంపేట ప్రాంతాన్ని నిండుకుండల మార్చేందుకు ఉమామహేశ్వర, చెన్నకేశవ, నిరంజన్ షావలి, మద్దిమడుగు అంజన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే అచ్చంపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చారగొండ మండల మొత్తం దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం వర్తింపచేసామని, అచ్చంపేటకు సీఎం కేసీఆర్ వచ్చినప్పుడు మరో మండలం ఎంపిక చేసి దళిత బంధు ఇవ్వాలని కోరుతానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్త రవిందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, పీఏసీఎస్ చైర్మెన్ సత్తు భూపాల్ రావు, పాలశీతలీకరణ ఛైర్మెన్ కట్టా గోపాల్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్

◆ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రెడీ అవుతుందని మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల నాయకులకు మైండ్ బ్లాక్ అవుతుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలో 100పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రూపకల్పన విషయంలో మేధావులు విద్యావంతులతో చర్చలు జరుగుతున్నాయని మా మేనిఫెస్టో ప్రకటించిన తర్వాత అన్ని పార్టీల నాయకులకు దిమ్మ తిరిగి బొమ్మ కనిపిస్తుందన్నారు. నియోజకవర్గానికి చెందిన కొంత మంది నాయకులు అధికార పార్టీకి ద్రోహం చేశారని, వారు గ్రామాలకు వస్తే నిలదీయాలన్నారు. గతంలో ఏ పార్టీ చేయలేని విధంగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మేము అధికారంలోకి వచ్చి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, స్థానిక ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, అధికార పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కల్వకుర్తికి తరలిన మండల నాయకులు

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి శంకుస్థాపనకు విచ్చేస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్యశాఖ మంత్రి హరీష్ రావు సభకు మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ర్యాలీని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జెండా ఊపి ప్రారంభిస్తున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యెన్నం భూపతి రెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్, సర్పంచ్ అంజయ్య, రైతు సమితి అధ్యక్షులు భాస్కర్ రావు, బీఆర్ఎస్ నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, వెంకటేష్, తిరుమల్ రావు, శ్రీనివాస్ యాదవ్, అశోక్, జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లకు గంతలు కట్టుకుని ఆశ కార్యకర్తల నిరసన

నవతెలంగాణ-తెలకపల్లి

తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.18వేల చెల్లించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తలు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. ఆశాలకు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలన్నారు. పెరుతున్న ధరలు ఆశా కార్యకర్తలకు పారితోషకం అందజేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు బాలమణి, పుష్ప, స్వప్న, భారతి, వరలక్ష్మి, చంద్రకళ, కళావతి పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటన సందర్భంగా ముందస్తుగా మండలంలోని సీఐటీయూ ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేయడాని ఆయన ఖండించారు. ఆశా వర్కర్లు శాంతియుతంగా న్యాయమైన సమస్యలు ప్రభుత్వాలను అడిగితే అరెస్టు చేసి అనగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఎన్ని అరెస్టులు చేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు.





పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేదర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా మండల ఆశా వర్కర్లు సమ్మె శిబిరంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ, పి హెచ్ సి మండల అధ్యక్షురాలు రాణి, ఆశా వర్కర్లు హసీనా, శకుంతల, సునీత, వనిత, పద్మ, లక్ష్మి, అన్నపూర్ణ , రోజా, శారద, శివమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై మొండి వైఖరిని విడనాడి వారి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆదివారం ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బాలపీరు, చిన్న కారుపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



వెల్దండ : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కళ్ళకు నల్లగంతలు కట్టుకొని తమ నిరసన తెలిపారు. ఆశ కార్యకర్తల దీక్షలకు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి హాజరై తమ మద్దతు తెలిపారు. అనంతరం వారికి రూ.5వేలు విరాళం అందజేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలో వందపడగల ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి హరీష్ రావు వస్తున్న నేపథ్యంలో ఆశ కార్యకర్తలను వెల్దండ పోలీసులు అరెస్టు చేశారు.

ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కల్వకుర్తి -జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 7వ రోజు సమ్మెలో ఆశా కార్యకర్తలు కళ్ళకు గంతులు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆశా వర్కర్ల సమ్మెకు ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్, మండలాధ్యక్షుడు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పరశురాములు, రాజేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం మహేందర్, గోపికృష్ణ, శివలు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రభావతి, నర్మద, పుష్ప, నిర్మల, జయమ్మ, భాగ్య, అమృత, మణెమ్మ, రాణి, వెంకటమ్మ బాలమణి, మంజుల, జానకమ్మ, జంగమ్మ, సరస్వతి, సుజాత, చంద్రకళ, రాధ, పద్మ భాగ్య, నాగమణి, చెన్నమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



వంగూరు : తెలంగాణ అంగన్వాడి, ఆశ వర్కర్లు తమ సమస్యలపై ధర్నాలు నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేయించడం సరైన పద్ధతి కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ధర్నా చేస్తే తప్పేంటన్నారు. అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మహిళలు అని చూడకుండా అంగన్వాడి టీచర్లను ఆశ వర్కర్లను అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వారిపై కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. కమ్యూనిస్టులు అంటే భయం ఎందుకని, అంటే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారనే భయం తప్ప మరేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బండపల్లి బాలస్వామి, శివరాములు, వెంకటమ్మ, సుచరిత, లక్ష్మమ్మ, ఆశా వర్కర్లు మాధవి, తిరుపతమ్మ, వసంత ఉన్నారు.

తెలకపల్లి : అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు, వారి సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన సమ్మె పోరును కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం 19 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ చిరు ఉద్యోగులకు సుప్రీంకోర్టు ఆదేశం మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి చంద్రకళ అంగన్వాడి ఉద్యోగుల మండల అధ్యక్షురాలు జహీరా బేగం ప్రభావతమ్మ, సుకన్య ,అక్సరి, విద్యావతి, సులోచన, శ్రీలత, సుగుణ, అలివేలు వివిధ గ్రామాల అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.





బల్మూరు : అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలని కనీస వేతన ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంగన్వాడీల 21వ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు భారతి, మంజుల, లీలావతి, శాంతమ్మ, జయప్రద, కృష్ణవేణి, చాందిని, చిట్టి, గంగమ్మ పోచమ్మ, సుమలత, బాలమ్మ, పుష్ప, భాగ్యమ్మ, నీలవేణి, నిలబడి పార్వతమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ దగ్గర అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. తాము సమ్మె చేపట్టి 21వ రోజు అయిన ప్రభుత్వంలో చలనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె శిబిరంలో బొడ్డెమ్మ కొడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ టీచర్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల, ప్రధాన కార్యదర్శి నిర్మల, జ్యోతి, విద్యావతి ,భారతి, చంద్రకళ, మాధవి, ఖాజా, చెన్నమ్మ, అలివేల ఉన్నారు.

చైతన్య స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



అచ్చంపేట : నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం పాఠశాలను నిర్వహిస్తున్న చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశా లలు తరగతి గదులు నిర్వహిస్తున్నారని సమాచారం తెలియడంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలను తనిఖీ చేశారు. శ్రీ చైతన్య స్కూల్ ఆదివారం తరగతి గదులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సరైన పద్ధతి కాదంటూ పాఠశాల యాజమాన్యానికి సూచించారు. తరగతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమీపం నుంచి మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ నాయకులు సమాచారం ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం ఎస్ఎఫ్ఐ నాయకులు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అన్ని ప్రైవేటు పాఠశాలలు ఆదివారం రోజున తరగతులు నిర్వహిస్తున్నారు. అదే మాదిరిగా మేము కూడా పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులతో చైతన్య పాఠశాల యాజమాన్యం చెప్పారు. సయ్యద్ మాట్లాడుతూ ఆదివారం రోజు విద్యార్థులకు స్వేచ్ఛగా వారి పనులు, వారి ఆటాపాటలులో కాలక్షేపం చేయవల సిన సమయాన్ని తరగతి గదులకు బంధించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో వారి స్వత ప్రచారాల కోసం విద్యార్థులను ర్యాంకులు తేవాలని ఒత్తిడి చేస్తున్నారాన్నారని వారు మండిపడ్డారు. సెలవు రోజుల్లో పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు కార్యచరణ ప్రకటించి ఆందోళనలు హెచ్చరించారు.

అగ్నిపత్ ఆర్మీకి సన్మానం

ఉప్పునుంతల : మండల కేంద్రంలో వ్యవసాయ కుటుంబనికి చెందినా లక్ష్మమ్మ, కృష్ణయ్య కుమారుడు మేడమెని మహేష్ అగ్నిపత్ ఆర్మీకి సెలెక్ట్ అయిన సందర్భంగా ఆదివారం ఉప్పునుం తల మండల, గ్రామ వాసులు మహేష్‌ను పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ కాలనీ గ్రామ పెద్దలు, యువకులు, స్నేహితులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ



బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా చేపట్టిన చేప పిల్లల పెంపకంలో భాగంగా ఆదివారం పాలెం గ్రామంలో పెంటోని చెరువులో చేప పిల్లలను విదిలారు. నాగర్‌కర్నూలు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ స్వాతి కిరణ్, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ గోవింద్, లావణ్య నాగరాజు, ఉప సర్పంచ్ చికొండ్ర రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులెందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు అంజి, గ్రామ అధ్యక్షుడు కాశన్న, బాలస్వామి, గ్రామ ముదిరాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ రాజ్యంలో బహుజనుల అరెస్టులు ఎందుకు?



తిమ్మాజిపేట : బీజేపీ, ఇతర పార్టీలు మీటింగులు పెట్టుకుంటే బహుజన బిడ్డల అరెస్టులు ఎందుకు అని బీఎస్పీ మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా వారిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేనికోసం ఈ అరెస్టులు వీరికి ఓట్లు వేసింది బహుజన సమాజం కాదా, మరి ఎందుకు అరెస్టులన్నారు. బహుజన రాజ్యంలో అందరికీ సమాన హక్కులు సమాన స్వేచ్ఛ సమాన విద్య నాణ్యమైన ఆరోగ్యం కావాలంటే మన పిల్లల భవిష్యత్తు కోసం బీఎస్పీకి ఓటు వేసి పోలీస్ ఆఫీసర్‌గా పని చేసిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్రాన్నికి ముఖ్యమంత్రి చేద్దామన్నారు.

బాధిత కుటుంబానికి రైతు సమితి పరామర్శ

బిజినేపల్లి : మండల కేంద్రానికి చెందిన గుంపాల మల్లయ్య(70) అనే వ్యక్తి అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజే శారు. ఎల్లవేళలా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఆయన వెంట మంగి రవి, మంగి మురళి, శ్రీకాంత్, మోహన్ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని వట్టెం నవోదయ పాఠశాలలో ఆదివారం ప్రధాని నరేందర్ మోడీ పిలుపు మేరకు వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఏక్ గంటా, ఏక్ దిన్, ఏక్ సాత్ స్వచ్ఛతా హీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.అమృతరెడ్డి, ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జానకిరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1 ఏ తారీకు ఏక్ గంట కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాలెం ఆవరణంలో, బస్టాండ్ ఆవరణంలో శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎన్.సుమలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాలెం సర్పంచి గోవిందు లావణ్య పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలం పరిధిలో పెనిమిళ్ళ గ్రామంలో ఆదివారం స్వచ్ఛహీ భారత్‌లో హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఏఎన్ఎం, ఎమ్మెల్ హెచ్‌పి పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్ వారు పరిసరాల శుభ్రత ఆరోగ్య పట్ల రోగాలను అరికట్టడానికి పలు సూచనలు వివరించారు.

పెద్దకొత్తపల్లి : స్వచ్ఛ భారత్‌లో భాగంగా మండలంలోని కూరగాయల మార్కెట్, బస్ షెల్టర్ దగ్గర సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దండు నరసింహ, ప్రస్తుత ఎంపీటీసీ శశికళ శివశంకర్, గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషులు ఆదివారం పోరకలతో ఉడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డి కోపుల ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరాచారి, పంచాయతీ కార్మికులు మల్లయ్య, రాముడు, చేన్నమ్మ, చంద్రకళ, పిహెచ్సి ఆశ భాగ్యమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పలు కార్యక్రమాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖరాచారి ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కస్తూరిభా పాఠశాల, గిరిజన బాలికల వసతి గృహంలో స్వయంగా చెత్తను



తొలగించి, విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య, సిపిడిఓ వెంకట రమణ, ఏసిపిడిఓ అనంతలక్ష్మి, అనిత, సఖి సునిత, అలివేలు, వాసు, కో ఆప్షన్ సభ్యులు రుక్మద్దిన్, బిఆర్ఎస్ నాయకులు, ఎల్ఐసి పాషా, ఖయాం, షకీర్ సైఫద్దీన్ పాల్గొన్నారు.

కందనూలు : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్ అన్నారు. స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 24 వార్డుల్లో అయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబురావు, కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, మేనేజర్ యాదయ్య, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామంలో సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, ఎంపీడీవో శ్రీనువాసులు స్వచ్ఛతా హీ సేవ పక్షోత్స వాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం రాములు నాయక్, ఏపీఓ ఈశ్వర్ జి, ఎంపిఓ సునీత, వార్డు సభ్యులు ఉన్నారు.



నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
సోమవారం 2 అక్టోబర్ 2023

సభలు, సమావేశాలు నిషేధం : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం నుంచి ఈ నెల 31 వ తేదీ వరకు జోగుళాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు ఎస్పీ కే. సృజన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1861 పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు.. డీ.ఎస్పీ లేదా ఎస్పీ స్థాయి అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. అలాగే ఆయుధాలు, పేలుడు సామాగ్రీ ,కర్రలు వంటివి తీసుకు వెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, డీజేల ద్వారా సందేశాలు , మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్లను వినియోగించడం నిషిద్ధమని వెల్లడించారు. ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని వెల్ల డించారు. విధులలో ఉన్న పోలీసు అధికారులు ,మిలిటరీ లో పని చేసే వారు, హెూంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పై ఉత్తర్వులు ఈ నెల 31 సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు.

మాయమాటలు చెప్పేవారిని నమ్మొద్దు

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



జోగులాంబ గద్వాల : ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా ఆదివారం గద్వాల నియోజకవర్గం గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూర్ గ్రామంలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఎమ్మెల్యే, సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా గ్రామం అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కోసం మరొక్కసారి నాన్నకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. గులాబీ జెండా గుండెకు హత్తుకొని నిత్యం ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యే కార్యకర్తలకు పార్టీ అండగా నిలిచిందని పేర్కొన్నారు. వారి కష్టసుఖాల్లో తోడుంటూ కుటుంబాలకూ అండగా నిలుస్తున్నదని, మరొమారు సీఎం కేసీఆర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సంజీవులు, సర్పంచ్ శివమణి లక్ష్మన్న,ఉప సర్పంచ్ రాముడు,గద్వాల్ మండల సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు , బీచుపల్లి అనంతరెడ్డి రాజారెడ్డి హనుమంత్ రెడ్డి,మోహన్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, నర్సింహులు, భాస్కర్,కృష్ణయ్య, జార్జి శైలేందర్ రెడ్డి, తిక్కప్ప, వీరాంజనేయులు, రాజు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో వైద్య శిబిరం



గట్టు : మండలంలోని మల్లాపురం తండాలో జ్వరాలు బాధపడుతున్నారని సర్పంచ్ తెలియజేయటంతో, వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది మల్లాపురం తండాను సందర్శించి అక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి జ్వరం ఉన్న ఇంటిలో పైరేత్రిన్ స్ప్రే చేశారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో లార్వాను తొలగించాలని సర్పంచ్ సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర విషజ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు, గట్టు సీ.హెచ్.ఓ హుసేన్ జిల్లా మలేరియా టీం, హెల్త్ అసిస్టెంట్,ఎ.ఎన్.ఎం, బ్రీడింగ్ చెక్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాదయాత్ర

గట్టు : ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ ఆదేశానుసారం సోమవారం గాంధీ జయంతి సందర్భంగా సత్యమే జయతే పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గట్టు మండల అధ్యక్షులు మహబూబ్ బాషా తెలిపారు. గట్టు మండల అంబేద్కర్ సర్కిల్ నుంచి, హరిజనవాడ, బీసీ కాలనీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహం, మెయిన్ బజార్,హై స్కూల్, మండల ఆఫీస్ నుంచి వెళుతూ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల కార్యవర్గం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక



వెల్దండ : మండలంలోని దుబ్బ తండాకు చెందిన వైఎస్ఆర్ టీపీ నాయకులు జంగునాయక్ ఆదివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జంగు నాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నానని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలలో జైపాల్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస మండల అధ్యక్షులు భూపతిరెడ్డి , మాజీ ఎంపీపీ జయప్రకాష్, నాయకులు జైపాల్ నాయక్ , గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెల్దండ : మండలంలోని మర్రిగుంత గ్రామపంచాయతీ చిన్య తండాకు చెందిన కిషన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా కిషన్ నాయక్ కు ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు సమకూర్చి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి, చందర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు ,రమేష్, లక్ష్మి దేవి ,కొండల్ యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

బిజినేపల్లి : మండలంలో గుడ్లనర్వ గ్రామంలో జన్మించిన లేట్ల యశస్వి తన మొదటి పుట్టినరోజు వేడుకలను లూ ర్దూ నగర్ కాలనీ దగ్గర ఉన్నట్టు ప్రశాంతి నిలయంలో వృద్ధుల మధ్యల కేక్ కట్ చేశారు. వారికీ పండ్లు పంపిణీ చేస్తూ తాను చిన్ననాటి నుండే సమాజ సేవ చేయడం , వృద్ధులకు సేవ చేయడంతో మంచి సంతృప్తి ఉంటుందని తమ తల్లి దండ్రులు భావించి వేలు ఖర్చుపెట్టి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం వృధా అవుతుందని భావించి తమ తల్లిదండ్రులైనటువంటి లెట్ల శివ కుమార్ కీర్తి భావించి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేపట్టారు. తను బాల్యం నుంచే ఉన్నతమైన ఆలోచనతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని వృద్ధాశ్రమ పెద్దలు దీవించారు. ఈ కార్యక్రమంలో లేట్ల భాను వట్టెం హరిహరన్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని ఆశావర్కర్ల నిరసన



ఉండవల్లి : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు కళ్లకు గంతలు కట్టుకొని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభు త్వం ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్ల మండల నాయకురాలు అమ్ములమ్మ , సుజాత , పద్మావతి , మద్దమ్మా తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మల్దకల్, ధరూర్ మండల చెందిన మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి క్రిష్ణమోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చులు పెట్టడానికి కులాల పేరుతో మతాల పేరుతో రంగురంగుల వేషాలు వేసుకొని మాయమాటలు చెప్పి సోదర భావంతో ఉన్న మన మధ్యల చిచ్చు పెట్టడానికి వస్తారు కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ని, నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గతంలో పాలకులు మహిళలను ఓట్ల కోసం ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం... రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఒంటరి మహిళలకు పింఛన్లు, కల్యాణలక్ష్మి, ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, ఆరోగ్య మహిళ, గురుకుల పాఠశాలు, కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, మహిళ సంఘాల పేరిట బ్యాంక్ లోన్స్, పోలీసు శాఖలో, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్, షీ టీమ్స్, ప్రసూతి సెలవులు వంటి తదితర పథకాలు మహిళల కోసం అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా అధికారులకు సైతం ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం తీసుకువచ్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు, యువతకు దిశా యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి ఆపద సమయంలో దిశాకు ఎస్ఓఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కోసం దిశ యాప్ విశిష్టతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, కౌన్సిలర్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సంగీత, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





గర్భిణులకు సీమంతం ..

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి , సర్పంచ్ బండ్ల జ్యోతి సమక్షంలో గర్భిణుల సీమంతం కార్యక్రమాలనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని 280 మందికి సీమంతం చేసి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ఎంతోమంది మహిళలు ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. మహిళలకు ఆసరా పింఛన్ వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ. 2016లు , కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేదింటి ఆడపడుచులకు పెద్దన్నగా నిలిచారన్నారు. గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు, డెలివరీ సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసుకున్న మహిళలకు మగ పిల్లవాడికి రూ.12 వేలు , ఆడపిల్లకు రూ.13 వేలతో పాటు కేసీఆర్ కిట్‌ను అందిస్తూ అన్ని విధాలుగా మహిళలకు అండగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సర్పంచు పద్మమ్మ, ఎంపీటీసీ శివ లీల, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ , అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

కందనూలు : అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ కార్యాలయం రాధాకృష్ణ భవన్లో వయోవృద్ధుల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 80 సంవత్సరాలు పైబడిన విశ్రాంత ఉద్యోగస్తులను ఏడుగురిని శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు జే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహించి రిటైర్ కావడంతో పాటు రిటైర్ అయిన తర్వాత కూడా 22 సంవత్సరాలు పైబడి 80 సంవత్సరాలు వయసును పూర్తిచేసుకుని చక్కగా జీవితం గడపడం చాలా అదృష్టమని, అలాంటి జీవనం గడపడానికి అవసరమైనటువంటి ఆరోగ్యం వారి అలవాట్ల వల్ల, వారి జీవన విధానం వల్ల కలగడం గొప్ప విషయమని, మరి ఇంకా చక్కటి ఆరోగ్యంతో సుదీర్ఘకాలం జీవించి వారి తరువాత తరాలకు వారి అనుభవంతో కూడిన సూచనలు, సలహాలను అందజేస్తూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. వృద్ధులంటే వయసు పైబడిన వారు కాదు అత్యంత అనుభవం కలిగినటువంటి వ్యక్తులని వారి అనుభవాన్ని వారి కంటే తక్కువ వయసు కలిగిన వారందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.వారి జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకొని లబ్ధి పొందాలని అన్నారు. వృద్ధులకు సముచిత స్థానమిచ్చి కుటుం బాలు గాని ఇతరులు గాని వారిని దేశ సంపదగా భావించి గౌరవించాలని అన్నారు. విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయంలో వారి కొరకై వారి సమయాన్ని సద్వినియోగం చేసుకొనుటకు వార్తాపత్రికలతో పాటు చెస్ క్యారమ్స్ తదితర గేమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వృద్ధ విశ్రాంత ఉద్యోగస్తులందరూ వారి సమయాన్ని కార్యాలయంలో పుస్తక పఠనం తదితర వాటి ద్వారా గడపవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూత్పూర్ కృష్ణయ్య, వార్డెన్ చెన్నయ్య, కృష్ణయ్య, సింహారెడ్డి, నారాయణరెడ్డి, బాలస్వామి, నారన్ రెడ్డి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమెరికా నివాసి భీమ్ రెడ్డి, స్థానిక గాయకులు వెంకటనరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీధర్, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, శ్రీనివాసులు, కళాధర్, సుదర్శన్ గౌడ్, లింగారెడ్డి భగవంతుడు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



- 300 మంది కాంగ్రెస్‌లో చేరిక - జెడ్పీ చైర్ పర్సన్ సరిత

గట్టు : కేటీదొడ్డి మండలంలోని కేటిదొడ్డి, కుచినెర్ల, చింతలకుంట... గట్టు మండలంలోని కొత్తపల్లి, ముచ్చోనిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సమక్షంలో గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలో నెట్టెంపాడు ప్రాజెక్ట్ రిజర్వాయర్ల నిర్మాణంతో కొంతమేరకు అభివృద్ధి జరిగిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందనే నమ్మకం తోనే వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలుస్తున్న ప్రజా బలంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అసెంబ్లీకి అధిక మెజారిటీతో పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, మహానంది రెడ్డి, తిమ్మారెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గుంత బాయి శ్రీను,చింతలకుంట జనార్ధన్, సురేష్, శేషాద్రి, విజేంద్ర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లందొడ్డిలో జెండావిష్కరణ..



తిరగబడదాం- తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా జెడ్పీ చైర్ పర్సన్ సరిత కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. వీరికి గ్రామంలోని ఘన స్వాగతం పలికారు. తద్వారా గ్రామ వీధుల్లో తిరుగుతూ బీఆర్ఎస్, బీజేపీల అక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాచార్ల మాజి సర్పంచ్ .వరలక్ష్మి .వెంకటస్వామి గౌడ్,గట ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి,గట్టు గౌస్, అల్వాల రాజశేఖరరెడ్డి, రామేశ్వరమ్మ, తిమ్మప్ప,శ్రీనివాస్ గౌడ్, ఆలూరు రవి, ఆంజనేయులు, మల్లేశ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఇమ్మనుల్, రాము, రవి, , అరగిద్ద రాజేష్, రమేష్, గ్రామ మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్

తిమ్మాజిపేట : బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. మండలంలోని బాజీపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు అల్వాల ఉషన్న కోడుపర్తి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త నడిపి జంగయ్య బాజీపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుంత సరస్వతమ్మ బుద్ధసముద్రం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త రసమల చెన్నయ్య ఇటీవల మరణించారు. ఆదివారం పార్టీ అధ్యక్షులు ఎంపీపీ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పంపిన పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ , ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి , సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ , మాజీ అధ్యక్షులు పీ. స్వామి , మండల మహిళా అధ్యక్షురాలు మణెమ్మ , సర్పంచ్ బొందయ్య , ఎంపీటీసీ బాలయ్య , నాయకులు రఘుమారెడ్డి , శివ , సైఫ్, శ్రీను ప్రసాద్ ఉన్నారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వెంకటయ్యగౌడ్

ఊరుకొండ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారధ్యంలో ఊరుకొండ మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటయ్య గౌడ్‌కి నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, పీసీసీ మెంబర్ ఏలుగొండ మధుసూదన్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మగోని వెంకటయ్య గౌడ్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఊరుకొండ మండల అధ్యక్షుడిగా తనను నియమించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అప్పగించిన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి తల్లి న్యాయం చేస్తానని.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిక్కు డు వంశీకృష్ణ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, మాజీ మండల అధ్యక్షుడు కుడుముల తిరుపతిరెడ్డి, ఉమ్మడి మిడ్జిల్ మాజీ సింగల్ విండో చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, బిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, అసెంబ్లీ సెక్రటరీలు దారా బంగారయ్య, గోవింద్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ మధు, ఆంజనేయులు, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్లకు ఐడీ కార్డులందజేత



గట్టు : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఫోటోగ్రాఫర్ , వీడియో గ్రాఫర్లకు ఆదివారం ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఐడీ కార్డులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ నెల హైదరాబాదులో జరగబోయే ఎగ్జిబిషన్ 6 ,7 ,8 తేదీలలో జరగబోయే ఎగ్జిబిషన్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోని మండల అధ్యక్షులు నరసింహ గౌడ్ , ఉపాధ్యక్షులు కమ్మర్ వెంకటేశ్, ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్లు, సుధీర్ కుమార్, త్యాగరాజు, వీరేష్, విశ్వనాథ్, శీను, పోలన్న తదితరులు పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకోవాలి : ఎమ్మార్పీఎస్

ఉప్పునుంతల : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాదిగలకు ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడేల్లి ఆంజనేయులు మాదిగ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ కు ప్రధానమంత్రి రాక నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీజేపీ సిద్ధాంతకర్త అయిన పండిట్ దిన్ దయల్ శర్మ అంత్యోదయ సిద్ధాంతానికి ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. అరెస్ట్ చేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడేల్లి ఆంజనేయులు మాదిగ, పిర్వటోనిపల్లి గ్రామ అధ్యక్షులు ఇంజమురి పర్వతాలు తదితరులు ఉన్నారు.



శ్రమదానం



నారాయణపేట టౌన్ : స్వచ్ఛ భారత్ సర్వేక్షన్ లో భాగంగా పతాంజలి యోగా సమితి నారాయణపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం సిటిజన్ క్లబ్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్వచ్ఛతా హీ సేవా ఏక్ దిన్ ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగా సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, సభ్యులు ఎల్. యశ్వంత్, బల్వీర్, ఎస్. బాలప్ప, రాజు, వెంకటేష్, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో ముస్లింల ర్యాలీ



నారాయణపేటటౌన్ : మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బహార్ పేట వీధి , లాల్ మజీద్ నుంచి పురవీధుల గుండా ముస్లిం లు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో 28 సెప్టెంబర్ రోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా ముస్లింలు ర్యాలీని ఆదివారానికి వాయిదా వేసుకున్నట్లు ముస్లిం మత పెద్దలు తెలిపారు. పోలీసుల అనుమతితో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పిల్లలు, యువకులు, పెద్దలు భారీగా పాల్గొన్నారు. లాల్ మజీద్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కిందికేరి, మాసుంవలి దర్గా, గణేష్ మార్క్, కాళమ్మ మందిర్ నుండి పాత బస్టాండ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం, సెంటర్ చౌక్, సరఫ్ బజార్ నుండి బువ్వమ్మ దర్గా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..
అంగన్‌వాడీల రాస్తారోకో



ఊట్కూర్ : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఆదివారం 21వ రోజు సమ్మెలో భాగంగా మక్తల్‌లోని అంతర్ రాష్ట్ర రహదారిపై అంబేద్కర్‌చౌక్‌లో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అంగన్వాడీలు పనిచేస్తున్నారన్నారు. గత 20 రోజుల నుంచి అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవరిస్తుందని ఆరోపించారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్, మినీ టీచర్స్ నిర్వాధిక సమ్మెలో సెంటర్లు తాళాలేసి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచే స్తున్నారని, వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారే అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 45 సంవత్సరాలు పైగా ఐసీడీఎస్ లో పనిచేస్తూ పేదలకు సేవలందిస్తు న్నారన్నారు. కనీస వేతనం,పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించకపోవడం దారుణమని అన్నారు. తమిళనాడు, పాండిచేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించినట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అక్కడ అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు రిటైర్మెంట్ బెనిఫిట్ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించారని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను వెట్టి చాకిరీ చేయించుకుంటూ అదనపు పనులు అప్పగిస్తూ బీఎల్ఓ డ్యూటీ లో నుంచి మినయించాలని , అధికారుల వేధింపులు ఆపాలని, బలవంతంగా అంగన్వాడీ సెంటర్లను తాళాలను ధ్వంసం చేసి పంచా యతీ కార్యదర్శులతో సెంటర్లను కొనసాగించడం ఎంతవరకు సమంజసమని



ప్రశ్నించారు . కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పింఛన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యువిటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని, అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణం లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పీఆర్సీ ఏరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలకు సంబంధించి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూనియన్ తో చర్చలు జరిపి అంగన్వాడీ ఉద్యోగుల నిర్వాదిక సమ్మెను విరమింపజేయాలని కోరారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ పుంజునూరు ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా కన్వీనర్ గోవింద్ రాజ్, ఉట్కూర్ మండల నాయకులు నారాయణ, కాంగ్రెస్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , నాయకులు గోపాల్ రెడ్డి, రవి, గద్వాల్, జీ. రవి కుమార్ యాదవ్, మామిళ్ల ఆంజనేయులు, చందపురం రాములు రవికుమార్ , ప్రాజెక్టు అధ్యక్షురాలు డీ. విజయలక్ష్మి ప్రధాన కార్యదర్శి జమున, ఉపాధ్యక్షురాలు యశోద , సహాయ కార్యదర్శులు ఎస్ మంజుల, శ్రీలత, రాధిక , భాగ్యలక్ష్మి గిరిజ, సుకన్య, సునీత మల్లమ్మ భాగ్యమ్మ, సురేఖ, వెంకటమ్మ మినీ టీచర్ లింగమ్మ, రేవతి, శ్రీలత, కే చంద్రకళ, మణెమ్మ,, రామేశ్వరి, ముంతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

కోస్గి : రాష్ట్ర వ్యాప్తంగా 21 రోజులపాటు సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతు సంగం జిల్లా కార్యదర్శి అంజిలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలోని మహబూబ్‌నగర్ - తాండూర్ ప్రధాన రహదారిపై అంగన్వాడీ ఉద్యోగులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 48 సంవత్సరాల పాటు అంగన్వాడీలు ప్రజలకు, ప్రభుత్వానికి సేవ చేస్తున్న కనీస వేతనంకు నోచుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం రూ. 26వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, పుష్ప, ప్రసన్న చంద్రకళ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దాడికి ఖండన ..



నారాయణపేటటౌన్ : అంగన్వాడీల సమ్మె భాగంగా జిల్లా కేంద్రంలో ఆదివారం రాస్తారోకో చేస్తున్న అంగన్వాడీలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌పై పోలీసులు విచక్షణ రహితంగా చేసిన ధాడీని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి , జిల్లా నాయకులు గోపాల్, జోషిలు ఖండించారు. గత 21 రోజులుగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్త రాస్తారోకో పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాస్తారోకోలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మహిళలని చూడకుండా అసభ్యపదాజాలంతో దూషించడంతో పాటు దాడి చేయడం సరైందికాదన్నారు. పోలీసుల దాడిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శికి తీవ్ర గాయాలయ్యాయని, స్పృహ కోల్పోయి నట్లు పేర్కొన్నారు. అలాగే మహిళలపై కూడా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దాడీని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. 21 రోజులపాటు శాంతియుతంగా నిరసన చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కక్షగట్టి ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తుందని, అందులో భాగంగా నారాయణపేటలో డీఎస్పీ పోలీస్ సిబ్బందితో రాస్తారోకో కార్యక్రమం ప్రారంభం కాగానే అక్కడికి చేరుకొని అంగన్వాడీలపై వెంటనే లాఠీచార్జి చేయడంతో పాటు దాడికి పాల్పడ్డారని అంగన్వాడీలు వాపోయారు. డీఎస్పీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. పోలీసుల వైఖరి మార్చుకోకపోతే పోలీసులపై ఆందోళనకు పూనుకుంటామని అన్నారు. నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాల్‌రామ్‌ను సీపీఐ(ఎం) నాయకులు పరామర్శించారు.

సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో..



జిల్లా కేంద్రంలో అంగన్వాడీ ఆయా వర్కర్స్ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఆదివారం నర్సిరెడ్డి చౌరస్తాలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌పై పోలీసులు చేసిన దాడిని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథ జిల్లా కార్యదర్శి బీ. రాము తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు , ఆయాల సమ్మెకు నాయకత్వం వహించిన సీఐటీయూ జిల్లా కార్యదర్శిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా నాయకులు అశోక్, దస్తప్ప, నరహరి, శివకుమార్, వెంకటయ్య, పవన్,రవి, సీపీఐ(ఎంఎల్)ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, పీఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పార్టీ టౌన్ కార్యదర్శి అంజి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో నిరసన చేస్తున్న సమయంలో అంగన్వాడీలకు మద్దతు తెలిపిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌పై దాడీ చేయడంతో హైకోర్టు న్యాయ వాది కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు ఖండించారు. జిల్లా ఆస్పత్రిలోచికిత్స పొందుతున్న బాల్‌రామ్‌ని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో అంజలయ్యగౌడ్, జోషీ, సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం



మరికల్ : 80ఏళ్లు నిండిన వృద్దులను మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ సునీత , నాయబ్ తహసీల్దార్ లతారెడ్డిలు వృద్దులైన హరి జన్ తిరుమలప్ప, లంబడి కొండప్ప, గానేటి వెంకటన్నలను శాలువా, పూలమా లలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చరణ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ హనుమంతు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్గీయ మాజీ మంత్రికి ఘన నివాళి



ఊట్కూర్ : స్వర్గీయ మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండలకేంద్రంలోని ఆయన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి బీ ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జగదీష్‌గౌడ్ చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఆయా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు నారాయణరెడ్డి , జనార్దన్ రెడ్డి లతో పాటు పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరుణ్ కుమార్ , మోహన్ రెడ్డి , నాసిర్ ఖాన్‌లతో పాటు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మరికల్ : గాంధీ జయంతి పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు మరికల్ మండల వికాస వేదిక కన్వీనర్ ఆంజనేయులు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ వీజీ కె.ఆర్ న్యూరో తలనొప్పి ,నరాల బలహీనత ,పక్షవాతం ,కండరాల వ్యాధి , వెన్నునొప్పి, మెడ నొప్పి, మెదడువాపు, తదితర వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని మండల ప్రజలు , రైతులు, యువ కులు,వ్యాపారస్తులు,మహిళలు,ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- నాల్గు జీపీ భవనాలు ప్రారంభం, కమ్యూనిటీ హాల్‌లకు భూమిపూజ
- ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కోస్గి : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం కోస్గి మండలంలోని చంద్రవంచ, మిర్జా పూర్, చెన్నారం, ముంగిమల్ల గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలను, ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. రూ.10 లక్షల రూపాయలతో సజ్జ ఖాన్ పేట గ్రామంలో మినీ బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ, నాచారం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ మండపం, కబ్రిస్తాన్ కాంపౌండ్ వాల్ కు భూమి పూజ, రూ.20 లక్షల రూపాయలతో ముంగిమల్ల లో ఆలయం షడ్డుకు భూమి పూజ, రూ.20 లక్షలతో చెన్నారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ, బిజ్జారం గ్రామంలో శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, పలు సీసీ రోడ్లకు భూమి పూజ, రూ.20లక్షలతో మిర్జాపూర్ గ్రామంలో తిరుమల దేవుని ఆలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతుబంధు, సబ్సిడీపై విత్తనాలు, దళిత బంధు, కులవృత్తులకు ప్రోత్సాహం, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజల దోహదపడుతున్నదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చేసింది ఎవరో ప్రజలు గమనించాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ కింద నిధులను తీసుకొని వచ్చి బీటీ రోడ్లను సైతం వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వైస్ ఎంపీపీ సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కోడి గంటి హరి, వెంకటయ్య, ప్రశాంత్‌రెడ్డి, మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ వల్లే కొడంగల్ అభివృద్ధి

కోస్గి : ప్రభుత్వం అధికారంలో లేకున్నా అనేక నిధులను తీసుకువచ్చి కొడంగల్ నియోజకవర్గంను అభివృద్ధి చేసింది రేవంత్ రెడ్డి అని టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, రమేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోస్గి బస్సు డిపోకు తన సొంత నిధులతో స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికి అప్పగించారని, 50 పడకల ఆసుపత్రిని, పాలిటెక్నిక్ కళాశాల, కోస్గి కొడంగల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, వివిధ గ్రామాలకు సబ్‌స్టేషన్లను మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కోస్గి మున్సిపాలిటీకి రూ.30 కోట్ల రూపాయల అప్పులు తెచ్చి పనులు చేశారని అన్నారు. అభివృద్ధికి అడ్డుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే అని చూస్తే మేమే ఫ్లెక్సీలు వేసుకుంటామని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలు చేస్తున్నది టిఆర్ఎస్ నాయకులు అని అన్నారు. సయ్యద్ పహాడ్ దర్గా నుంచి ఏపీకే ఫంక్షన్ హాల్ వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు 9 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి చేయలేదని మండిపడ్డారు. నష్టపోయిన బాధితులకు పరిహారం కూడా అందించలేదన్నారు. దౌల్తాబాద్,బొమ్రాస్పేట మండలాలలో మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎందుకు పూర్తి చేయలేదో తెలియజేయాలన్నారు. ఫుడ్ కోర్టు, ఓపెన్ జిమ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కూరగాయల మార్కెట్ లలో నిధులను దుర్వినియోగం చేశారని అన్నారు.ప్రభుత్వ మున్సిపల్ కార్యాలయం పార్టీ కార్య కళాపాలకు ఉపయోగిస్తే సహించేది లేదని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బస్ స్టేషన్‌లో మహిళలకు మూత్రశాలలో ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇద్రిస్, నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, దోమ రాజేశ్వర్, బాల్రాజ్, సలీం, ఇజాజ్, దేవేందర్, గిరి ప్రసాద్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



ఊట్కూర్ : కొల్లూరు గ్రామంలో బీరప్ప తాత ఆలయాన్ని కొత్తకోట సిద్దార్థ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి , గోపాల్ రెడ్డి , రవి కుమార్ యాదవ్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , రంజిత్ రెడ్డి , ఆంజనేయులు, ఎడవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన నాయకులు

మరికల్ : మండలకేంద్రంలో పాలమూరు ప్రజాగర్జన సభకు ఆదివారం మరికల్‌మండలంలోని అప్పంపల్లి, మరికల్ ,పెద్ద చింతకుంట, మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో చలో పాలమూరు అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. నారాయణపేట నియోజకవర్గానికి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి ,భాస్కర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి ,బీజేపీ మండల అధ్య క్షుడు బండగొండ భాస్కర్‌రెడ్డి , తిరుపతిరెడ్డి, కొండయ్య , విజయ్ రెడ్డి కప్పే మల్లేష్, వేణుగోపాల్, శ్రీరామ్ ,వెంకటేష్ ,రమేష్ ,నరేష్ ,నరేష్ రెడ్డి , మండ లంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు.



చిత్తనూర్ యువక మండలి ఆధ్వర్యంలో శ్రమదానం

- నల్ల బ్యాడ్జీలతో నిరసన



మరికల్ : మండలంలోని చిత్తనూర్ యువక మండలి ఆధ్వర్యంలోఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి శ్రమదానం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు నల్ల రిబ్బన్లతో నిరసన తెలుపుతూ శ్రమ దానం నిర్వహి ంచారు. అనంతరం చిత్తనూరు యువక మండలి సభ్యుడు బోయ నరేందర్ మాట్లా డుతూ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువకులు, పెద్ద లకు కృతజ్ఞతలు తెలిపారు.చిత్తనూర్ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వడంలో ప్రతి పౌరుడు తన వంతుగా కృషి చేయడం హర్షణీయమన్నారు. పరిశు భ్రంగా ఉన్న చిత్త నూరు గ్రామాన్ని కాలుష్యం చేయ డానికి కంకణం కట్టు కొని పారిశ్రామికవేత్తలు చిత్త నూరు శివారులో తలపెట్టిన ఇథనాల్ కంపెనీ వల్ల ఇప్పటికే మన్నెవాగు పరిసర ప్రాంతాలు నీటి పొల్యూషన్, గాలి పొల్యూషన్ తో, పూర్తిగా వాతావరణం ధ్వంసం కావడం జరుగుతున్న వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలకు గుర్తు చేస్తూ చిత్తనూరు ఇథనాల్ కంపెనీ తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్ల రిబ్బన్లతో నిరసన తెలి యజేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను నాశనం చేసే ఇలాంటి హాని కర ఫ్యాక్టరీలను గ్రామాల మధ్య నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు హరీష్ బాలకృష్ణ, చింతలయ్య, యువక మండలి సభ్యులు మురళి, మణి వర్ధన్, నరేందర్, బోయ నరేందర్, నవీన్, రవి, రాజ వర్ధన్, ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్



ఊట్కూర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఒక గంట పరిశు భ్రత కోసం శ్రమదానం చేయటం లో భాగంగా స్థానిక సర్పంచ్. ఉప సర్పంచ్ తో పాటు గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్లపై ఉన్న చెత్త చెదరని శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శు భ్రతను పాటించాలని, చెత్త ఎక్కడబడితే అక్కడ వేయరాదని ,చెత్త సేకరణ కోసం వచ్చే వాహనంలో



చెత్తను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హిబాద్ తుల్ రహి మాన్, పంచా యతీ కార్యదర్శి సుమ రెడ్డి , గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

"స్వచ్ఛతా హీ సేవా"

మరికల్ : మండల కేంద్రంలో ఆదివారం కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్ కే గోవర్ధన్, పంచాయతీకార్యదర్శి శ్రీనివాసరావు, నారాయణపేట రోడ్డు, రైతు బజార్ సమీపంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మరికల్ మండలంలోని అప్పం పల్లి, ఇబ్రహీంపట్నం, రాకొండ, మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీ ంపట్నం ఎంపీ టీసీ సీమ గోపాల్, ఉపసర్పంచ్ పాపిరెడ్డి ,వార్డ్ మెంబర్లు, రామకృష్ణారెడ్డి, నారా యణ పేట నియోజకవర్గానికి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ,బీజేపీ మండల అధ్యక్షుడు బండగొండ భాస్కర్ రెడ్డి , తిరుపతిరెడ్డి , నారా కొండయ్య ,విజయ్‌రెడ్డి , వేణుగోపాల్, శ్రీరామ్, వెంకటేష్, రమేష్ ,నరేష్ , నరేష్ రెడ్డి , గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.